


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 03 | శుక్రవారం 8 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 03 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 FRIDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00

## రప్పా.. రప్పా.. అంటే ఏపీ పోలీసులు రప్ఫాడిస్తారు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరులు రెచ్చిపోతుండటంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటులేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు.బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదు తుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హెూం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

## చేనేతలకు చంద్రబాబు బంపర్ ఆఫర్..

### 25 వేల నజరానా..!




అమరావతి: జాతీయ చేనేత దినోత్సవం రోజు సీఎం చంద్రబాబు చేనేత వర్గాలకు శుభవార్త చెప్పారు. ఇవాళ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ తో కలిసి పాల్గొన్న చంద్రబాబు కీలక ప్రకటన చేశారు.చేనేత కుటుంబాలకు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.ప్రతీ చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు ఇచ్చేలా నేతన్న భరోసా పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీంతో జాతీయ చేనేత దినోత్సవం రోజున చేనేతలకు భారీ ఊరట దక్కినట్లయింది. అలాగే ఈ నెల నుంచి చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనునన్నట్లు చంద్రబాబు మరో ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా 93 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని చంద్రబాబు ప్రకటించారు.తొలిసారి నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన చరిత్ర టీడీపీది అని చంద్రబాబు తెలిపారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా టీడీపీ చేనేత కార్మికుల కోసం పోరాటం చేసిందన్నారు. రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నా.. తనకు మొట్టమొదట గుర్తుకువచ్చేది చేనేత కార్మికులేనని తెలిపారు. నేతన్నలు నేసే బట్టలపై ఐదు శాతం జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. దీంతో పాటు రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేసినట్లు చంద్రబాబు గుర్తుచేశారు.ఏపీలో వివిధ ప్రాంతాల్లో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, తద్వారా వెంకటగిరి, మంగళగిరి, శ్రీకాళహస్తి, ఉప్పాడల్లో 1374 మందికి ఉపాధి దొరుకుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు అమరావతిలో త్వరలోనే హ్యాండ్ లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆదరణ-3 కింద చేనేతల కోసం మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తామని సీఎం వెల్లడించారు.


## రూ.23వేల కోట్ల హవాలా సొమ్ము..

## బాధితులకు చేరింది: కేంద్రం

దిల్లీ: మనీలాండరింగ్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటివరకు రూ.23వేల కోట్ల హవాలా సొమ్మును స్వాధీనం చేసుకుంది.ఆ మొత్తాన్ని ఆర్థిక నేరాల బాధితులకు చెల్లించినట్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గురువారం సుప్రీంకోర్టుకు తెలిపారు.దివాలా తీసిన భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్ (బీపీఎస్ఎల్) ఆస్తుల విక్రయానికి అనుమతినిస్తూ ఈ ఏడాది మేలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని సమీక్షించాలని అభ్యర్థనలు రావడంతో రివ్యూ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం విచారణ జరుగుతుండగా.. ఓ న్యాయవాది మాట్లాడుతూ బీపీఎస్ఎల్‌పై ఈడీ కేసు గురించి ప్రస్తావించారు. దీనికి సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ బదులిస్తూ.. 'ఇక్కడ కూడా ఈడీ ఉందా?' అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "ఇక్కడో వాస్తవం చెప్పాలి. ఈ విషయాన్ని ఇంతవరకూ మేం ఏ కోర్టులోనూ చెప్పలేదు. ఇప్పటివరకు ఈడీ మనీలాండరింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా రూ.23వేల కోట్లను స్వాధీనం చేసుకుంది. ఆ మొత్తం దేశ ఖజానాలో ఉండదు. దాన్ని బాధితులకు ఈడీ చెల్లించింది" అని వివరించారు.అయితే, ఈ కేసుల్లో శిక్షల రేటు ఎలా ఉందని సీజేఐ అడగ్గా.. శిక్షలు పడిన సందర్భాలు తక్కువే అని ఎస్‌జీ కోర్టుకు తెలిపారు. "దోషులుగా తేలకపోయినా.. విచారణ పేరుతో సంవత్సరాల పాటు మీరు వారికి శిక్ష వేస్తున్నారు కదా" అని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

## ఆ ఒక్క నియోజకవర్గంలోనే లక్ష నకిలీ ఓట్లు!

### రాహుల్ ఆరోపణలు





న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో నకిలీ వ్యక్తుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు.ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వస్తున్నాయని, హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలితాలు తమ అనుమానాలకు బలం చేకూర్చాయని చెప్పారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఆయన.. ఇందుకు సంబంధించి మీడియా సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు.' 'మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోద య్యారు. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువ. మహారాష్ట్రలో లోక్‌సభ, విధానసభ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారు. ఓటర్ల జాబితా మాకు ఇచ్చేందుకు ఈసీ నిరాకరించింది. అది దేశ సంపద.. దానిని ఎందుకు చూపిం చట్లేదు" అని రాహుల్ ప్రశ్నించారు .అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న తమ అనుమానం మహారాష్ట్ర ఫలితాలతో నిజమైందన్నారు. మెషిన్ రీడ్ చేయగల ఓటరు లిస్టును ఎన్నికల సంఘం ఇవ్వకపోవడం మరిన్ని అనుమా నాలకు తావిస్తోందన్నారు. అటు కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 6.5లక్షల ఓట్లకు గాను లక్ష ఓట్లు నకిలీవి, తప్పుడు చిరునామావేనని తమ పరిశో ధనలో తేలిందని చెప్పారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ, మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితాను విశ్లేషించామని రాహుల్ గాంధీ వెల్లడించారు. "ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో 11,965 డూప్లికేట్ ఓటర్లు, 40,009 నకిలీ, తప్పుడు చిరునామా, 10,452 బల్క్ లేదా సింగిల్ అడ్రస్, 4132 తప్పుడు ఫొటోలు ఉన్న ఓటర్లు, మరో 33,692 ఓటర్లు ఫారం-6 దుర్వినియోగం చేశారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**స్పందించిన ఎన్నికల సంఘం..**

కర్ణాటకలో ఓటర్ల జాబితా విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం స్పందించింది. "ఓటర్ల జాబితాలో అనర్హులను చేర్చారని, అర్హులైన ఓటర్లను మినహాయి ంచారని ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో.. సంబంధిత ఓటర్ల వివరాలు డిక్లరేషన్ రూపంలో అందజేయండి. తద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటాం" అని రాహుల్ గాంధీకి ఓ లేఖ రాసింది.

## మా నాన్నను ఆ ముగ్గురే చంపినట్లు సంతకం చేయమన్నారు

### వివేకా కుమార్తె సునీత



కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానం దరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్‌రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమ య్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు."జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. గతంలో తెదేపా నేతలు చంపారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు.ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. మా బంధువు సురేశ్‌పై అవినాష్ అనుచరులు దాడి చేయించారనే అనుమానముంది. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి" అని సునీత అన్నారు.

## విశ్రాంత ఐపీఎస్ రఘువీర్‌రెడ్డిపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు



అమరావతి: విశ్రాంత ఐపీఎస్ అధికారి రఘువీర్‌రెడ్డి పై వచ్చిన అభియోగాలపై దర్యాప్తునకు విచారణాధికారిని ఏపీ ప్రభుత్వం నియమించింది.ఇంటెలిజెన్స్ ఐజీ రామకృష్ణను విచారణాధికారిగా, అనంతపురం డీఐజీ షిమునిని ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. రఘువీర్‌రెడ్డిపై నమోదైన అభియోగాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొనంది.2024 ఎన్నికల సమయంలో నంద్యాల ఎస్పీగా రఘువీర్‌రెడ్డి పనిచేశారు. ఎన్నికల ప్రచారం వేళ నంద్యాల వైకాపా అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డిని ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ కలిశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నంద్యాలలో అల్లు అర్జున్ పర్యటన, భారీ ర్యాలీకి అనుమతించారని రఘువీర్‌రెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. అదే రోజు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు పర్యటన ఉండగా పోటీగా వైకాపా ర్యాలీకి అనుమతించినట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. శాంతిభద్రతల సమస్య సృష్టించేలా వ్యవహరించారంటూ అప్పట్లోనే నాటి ఎన్నికల అధికారులు కేసు పెట్టారు. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తూ నిబంధనలకు తూట్లు పొడిచారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రఘువీర్‌రెడ్డిపై వచ్చిన అభియోగాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.


## ప్రధాని మోదీని కలిసిన కమల్‌హాసన్.. సోషల్ మీడియాలో పోస్టు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ని ప్రముఖ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్‌హాసన్ గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ..సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. "ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరా" అని తెలిపారు.మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు. స్టంట్ మాస్టర్స్ అన్బు- అరివును దర్శకులుగా పరిచయం చేస్తూ.. కమల్ హీరోగా నటించనున్నారని కోలీవుడ్‌లో కొన్ని రోజుల క్రితం వార్తలొచ్చాయి. దీనిపై అధికారిక ప్రకటన లేదు.

## గోవాలో అశోక్ గజపతిరాజు ఎఫెక్ట్ మొదలు

### ఆ పని చేస్తే 3 లక్షలు ఫైన్..




అమరావతి: ఏపీలో సుదీర్ఘకాలం పాటు రాజకీయాలు చేసి తాజాగా గోవా గవర్నర్ గా ఎంపికైన అశోక్ గజపతిరాజు తాజాగా ఆ బాధ్యతలు చేపట్టారు. వచ్చీ రాగానే గోవాపై తనదైన ముద్ర వేసేందుకు అక్కడి ప్రభుత్వంతో కలిసి ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గోవా మంత్రివర్గం తాజాగా కేబినెట్ భేటీలో ఓ కీలక బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే కచ్చితంగా రాష్ట్రంలో మార్పు కనిపించబోతోంది.చిన్న రాష్ట్రమైన గోవాలో ప్రస్తుతం జనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారబోయటం. దీంతో సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఇప్పటికే సోషల్ మీడియాతో పాటు బహిరంగంగా కూడా అక్కడి ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజు చొరవ చూపినట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వానికి ఈ చెత్త సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని రాజు గారు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం తాజా కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో ఇకపై చెత్త పార బోస్తే తొలుత 200 జరిమానా విధిస్తామని రెండోసారి పట్టుబడితే మాత్రం 3 లక్షల వరకూ జరిమానా విధించేందుకు వీలుగా కొత్తగా చట్టంలో మార్పులు చేయబోతోంది. ఈ మార్పులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం గోవా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. వీటిలో కేబినెట్ ఆమోదించిన మార్పుల ప్రకారం గోవా నాన్ బయోగ్రేడబుల్ గార్బేజ్ చట్టానికి సవరణ బిల్లును ప్రవేశపెట్టబోతున్నారు. ఈ మేరకు సీఎం ప్రమోద్ సావంత్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, జలవనరుల్లో చెత్త పారబోసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలపై అక్కడి కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ పెంచి జరిమానాలు విధించబోతోంది.

# మున్సిపల్ పాఠశాలకు బాపట్ల రోటరీ క్లబ్ కార్యదర్శి అందించిన సహకారం...



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగస్టు 07: స్థానిక పట్టణంలోని రైలు పేట పార్కు వద్ద మున్సిపల్ హైస్కూల్ పాఠశాలకు గురువారం రెండు సీలింగ్ ఫ్యాన్లు, భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, లక్ష్మీరాజ్యం దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంచి, భోజనం తినేందుకు ప్లేట్లు, పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ఇంటి వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన భోజన ప్లేట్లను, పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు,బుర్లె రామ సుబ్బారావు, జే వి కృష్ణారావు, ఎస్ రమేష్ బాబు, కోళ్లపూడి ఉపేంద్ర గుప్త, షేక్ మస్తాన్ వలి, వి ఎల్ పి కుమార్, తాళ్లూరి మల్లికార్జునరావు, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



# చేనేతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



రాయల్ జర్నలిజం(చీరాల)ఆగస్టు 07: రాష్ట్రంలో చేనేతలకు పార్టీ ఆవిర్భావం నుంచి తమ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,మీ మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. బాపట్ల జిల్లాలోని చీరాల నియోజకవర్గం జాండ్రపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఆత్మీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతల అభ్యున్నతి కోసం టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు నాయుడు చేనేతలు గౌరవ ప్రదమైన జీవితం సాగించాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు చేనేతలకు పెద్ద దిక్కుగా, మంత్రి లోకేష్ ముద్దు బిడ్డగా వ్యవహరిస్తూ, చేనేత రంగ అభివృద్ధికి రేయింబవళ్ళు కృషి చేస్తున్నారన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు మేలు కలిగేలా నాలుగు పథకాలకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఏడాదికి మార్గాలపై నేసే నేతన్నలకు రూ.15 వేలు, మర మార్గాలపై ఆధారపడిన వారికి రూ.32 వేలు ఆదా అవుతుందన్నారు. నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.25 వేలు అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నారన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం రియింబర్స్ మెంట్ అందజేయనున్నామన్నారు. త్రిఫ్ట్ నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 50 ఏళ్లు నిండిన 93 వేలకు పైగా నేతన్నలకు రూ.4 వేల పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం.మాల కొండయ్య, ఉగ్ర నరసింహారెడ్డి, సాంబశివరావు, నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి వేగేశన విడుదల చేసిన నిధులు సంపూర్ణం: ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



రాయల్ జర్నలిజం(కర్లపాలెం)ఆగస్టు 07: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం అభివృద్ధికి శాసనసభ్యులు వేగేశన కేటాయించిన నిధులు సంపూర్ణంగా ఉపయోగించబడ్డాయని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. గురువారం తన కార్యాలయము వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు కూడా లేని కొందరు నిరుపేదలకు, ప్రజా ప్రయోజనార్థం పబ్లిక్ స్థావరాలలో ఉపయోగించుకొనుటకు మొత్తం 23 చేతి పంపులు కోసం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కేటాయించిన నిధులను సంపూర్ణంగా ఉపయోగించి 23 చేతి పంపులు వేయటం జరిగిందిని, గ్రామంలో వేసిన పంపులను ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ బాషా పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరిచారాణి తెలిపారు. ఒక మంచి ఆశయంతో పేదలు మరియు ప్రజా ప్రయోజనార్థం నిధులు మంజూరు చేయటం సంతోష దాయకం అని కొనియాదారు. గ్రామంలో సమగ్ర సర్వే ద్వారా మరికొంత మంది పేదలను గుర్తించామని, వేగేశన నరేంద్ర వర్మ సహకారంతో త్వరలో మిగిలిన వారికి కూడా చేతి పంపులు వేయుటకు ప్రయత్నిస్తాము అని ఎంపీటీసీ తాండ్ర తెలిపారు. ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ ఏఈ బాషా మాట్లాడుతూ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు నల్లమోతు వారి పాలెం గ్రామంలో వేసిన 23 చేతి పంపులను గుర్తించటం జరిగిందని,సంబందిత రిపోర్ట్ తయారు చేసి ఉన్నతాధికారులకు అందించటం జరుగుతుందని తెలిపారు. ఎస్టీ కాలనిలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీరు అవసరాల కోసం చేతి పంపును మంజూరు చేసిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కు ఉపాధ్యాయులు విజయ్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. రాధాకృష్ణనగర్ (యాదవ పాలెం) లోని పేదలకు చేతి పంపులు వేయటమే కాకుండా శ్మశాన వాటికకు చెందిన స్నానాల స్థలంలో కూడా స్నానాల కోసం చేతి పంపును వేయించిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కు రాధాకృష్ణనగర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అంతిమంగా ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తన గ్రామంలో పేదలకు సహాయార్థం మండల పరిషత్ నుండి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు కు, ఎంపీపీ యారం వనజ కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు కు మరియు అధికారులకు ధన్యవాదాలు తెలియ జేశారు.




# దివ్యాంగుల సంక్షేమానికి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగస్టు 07 దివ్యాంగుల సంక్షేమ0కొరకు జిల్లా కలెక్టర్ వెంకట



మురళి ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని జిల్లా ప్రాంగణంలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగినదని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి శ్రీమతి సువార్త తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వారానికి మూడు రోజులు గురు, శుక్ర, శనివారములు బాపట్ల జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు తెలుసుకోవడానికి వారి యొక్క వినతి పత్రాలు తీసుకోవడానికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. దివ్యాంగుల సంఘాల నాయకులు గోగన ఆదిశేషు, పీట్ల శ్రీనివాస్ రెడ్డి, కంది వెంకటరెడ్డి, చల్లారామయ్య, జోసెఫ్, రాంరెడ్డి, బాల సుందర్, రాజశేఖర్, మౌలాలి, కొండలుతో పాటు మరికొంతమంది దివ్యాంగులు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్నా,



నాయకులు కార్తీక్ యాదవ్, షరీఫ్ యాదవ్, లక్ష్మీనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన బాపట్ల వైఎస్ఆర్ సీపి

రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగస్టు 07: పులివెందులలో టిడిపి నేతలు వైయస్సార్సీపి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం స్థానిక చీల్ రోడ్డు సెంటర్ లగల పూలే విగ్రహం వద్ద వైఎస్ఆర్ సీపీ బీసీ నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన కూటమి సీఎం చంద్రబాబు మా బీసీ నేత ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మీద ఉద్దేశపూర్వకంగా టిడిపి నేతలతో చేయించిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు మరియు బీసీ సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పులివెందులలో జడ్పిటిసి ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఈ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ప్రజలు మీ మీదనే నమ్మకం కలిగి



ఉంటే ఈ విధంగా ఆందోళనలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే చంద్రబాబు ఈ కూటమి సీఎంగా అధికారంలోకి వచ్చారని, ఈవీఎంల ఓట్ల లెక్కింపు ద్వారానే అధికారంలోకి వచ్చారని ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలలో టిడిపి నాయకులను ప్రజలు ఓడిస్తారనే భయం పట్టుకుందని, పులివెందులతో పాటు రాష్ట్రంలో ఉన్న బీసీలు సీఎం చంద్రబాబు నాయుడుకు తప్పకుండా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో బాపట్ల జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసుమల్ల వాసు, బాపట్ల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పీటా వేణుగోపాల్, బాపట్ల వైయస్ఆర్సీపీ బీసీ సీనియర్ నాయకులు సాయిల మురళి, జిల్లా మున్సిపాలిటీ అధ్యక్షులు బత్తుల అనీల్ మరియు బీసీ నేతలు పిన్ని బోయిన ప్రసాద్ యాదవ్, తన్నీరు వెంకట్రావు, నర్రా వెంకటరావు, పులి శ్రీను, బాపట్ల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా, బాపట్ల పట్టణ వైసీపీ యువజన అధ్యక్షులు ఊరబండి గోపీనాథ్, నక్కల పవన్ కుమార్, పాలపర్తి గోపి, జమ్ముల పాలెం మాజీ సర్పంచ్ ఎహొూషువా, చీరాల రైతు సంఘం నాయకులు రమణారెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షులం కోడూరి శివప్రసాద్ రెడ్డి తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# నిద్రాహారాలు మాని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల ) ఆగస్టు 07: సీజనల్ వ్యాధులను నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై 11 శాఖల అధికారులతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రభలే అవకాశమున్న పరిస్థితులలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిద్రాహారాలు మాని చిత్తశుద్ధితో పనిచేయాలని హెచ్చరించారు. ముఖ్యంగా నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, వేటపాలెం మండలాలలో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. డెంగ్యూ, విష జ్వరాల వంటివి ప్రబలకుండా, అన్ని పరిస్థితులు అధీనంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. చెరుకుపల్లి, నగరం, వేటపాలెం నగరం మండలాలలో 8 డెంగ్యూ కేసులు నమోదయాయన్నారు. డెంగ్యూ కేసులు పెరగకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాపిడ్ టెస్ట్ లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల చుట్టూ పరిధిలో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయాలన్నారు. మురుగునీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, లార్వా నిర్మూలనకు గంబూషియా చేపల యూనిట్లు 100 విడుదల చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులనైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలను చెప్పు సంపద కేంద్రాల గాకుండా డంప్ చేస్తే చర్యలు ఉంటాయన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. తాగునీరు కలుషితం గాకుండా చూడాలని, నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలన్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాను ఫైవ్ స్టార్ మాదిరిగా మార్చాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సమష్టి కృషితోనే అంటూ వ్యాధులు పూర్తిస్థాయిలో నిర్మూలించగలరని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశాలు ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది... జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- పోలీస్ సహాయం క్షణాల్లో పొందేందుకు “శక్తి యాప్”
- ప్రతి శక్తి బృందానికి ఎస్ఐ స్థాయి అధికారి ఇంచార్జిగా ఉంటారు



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగస్టు 07: ఆడపిల్లలు, మహిళల రక్షణ పోలీస్ బాధ్యత, వారిని కంటికి రెప్పలా పోలీస్ శాఖ కాపాడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి బాపట్ల పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు విచ్చేసి, జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టారు. విద్యార్థినులు రాఖీలు కట్టడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. వారికి ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పరిస్థితి, ఏవైనా సమస్యలున్నాయా? ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నారా? తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి, క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారని వివరించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని భాష్యం పాఠశాల విద్యార్థులు రాఖీ కట్టేందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలీసులకు రాఖీలు కట్టడం కేవలం సంప్రదాయానికి మాత్రమే కాకుండా, పోలీస్ శాఖపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించడం పోలీస్ బాధ్యతని పేర్కొన్నారు. వారిని కంటికి రెప్పలాగా కాపాడేందుకు పోలీస్ శాఖలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. మహిళల భద్రత కోసం, ఏ సమస్య వచ్చినా పోలీస్ సహాయం క్షణాల్లో పొందేందుకు “శక్తి యాప్” రూపొందించడం జరిగిందని తెలిపారు. అనుకోని ఆపద వచ్చినపుడు, లేదా తక్షణ సహాయం అవసరమైనపుడు, యాప్‌లోని %ూూూ% బటన్ ప్రెస్ చేస్తే నిమిషాల్లో సంబంధిత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని భద్రత కల్పిస్తారని వివరించారు. మహిళలకు 24/7 అందుబాటులో ఉండే శక్తి వాట్సాప్ నంబర్ 7993485111ను ఇటీవల అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పిస్తూ, ఈవ్ టీజింగ్‌లను అరికట్టేందుకు, మహిళలకు చట్టాలపై, వారి హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు జిల్లాలో 5 శక్తి బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి శక్తి బృందానికి ఎస్ఐ స్థాయి అధికారి ఇంచార్జిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు, మహిళలు మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చి తమ సమస్యలు చెప్పినప్పుడే మరింత భద్రత కల్పించగలమన్నారు. మహిళలు, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని, వాటిని సాధించి గొప్ప స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.



# డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

- జ్వరంతో బాధపడుతున్న రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలి
- తాగునీరు కలుషితం లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- తక్షణమే కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్తారు



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగస్టు 07: డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డెంగ్యూ కేసులు నమోదైన చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం మండలాలలోని ముత్తుపల్లి, నగరం, గొళ్ళపల్లి, ఈదుపల్లి ప్రాంతాలలో విస్తృతంగా కలెక్టర్ గురువారం పర్యటించారు. ఆ గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, ఫీవర్ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య శిబిరాల నిర్వహణ, సేవలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్వయంగా తీసుకున్నారు. జ్వరాలతో బాధపడుతున్న ప్రజలను పరామర్శించారు. ఆ గ్రామంలోని ప్రజల ఇళ్లలోకి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరుగునీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. వారి ఇంట్లో మురుగు నీరు బయటకు వెళ్లే మార్గాలను పరిశీలించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యం అందిస్తున్న తీరును స్వయంగా తెలుసుకున్నారు. ముత్తుపల్లి ఎస్సీ కాలనీలో ఎం ఎమేల్యమ్మ జ్వరంతో బాధపడుతుండగా ఆమెకు అందిన వైద్యంపై ఆరా తీశారు. జ్వరంతో ఉన్న ఎం సునీతకు ప్లేట్లెట్లు 1.50 లక్షల నుంచి 96 వేలకు తగ్గిపోవడంతో తక్షణమే వైద్యశాలకు తరలించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మాణిక్యమ్మ ఇంటి ఆవరణలో మరుగునీరు ఉండడంపై నిలదీశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మీరంతా పరిశుభ్రంగా ఉంటూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని వారికి సూచించారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట యుద్ధ ప్రాతిపదికన వైద్య సేవలు అందిస్తూనే, మరోవైపు ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తుపల్లి గ్రామం ప్రధాన రహదారి వద్ద అధికంగా చెత్త నిల్వ ఉండడం, దుర్గంధం వెదజల్లుతున్నప్పటికీ తొలగించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. సదరు ఎండిఓ కు చార్జిమెమో జారీ చేయాలని డి ఎల్ డి ఓ ను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నగరంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈదుపల్లి, తాడివారిపల్లిపాలెం, ముత్తుపల్లి గ్రామాలలో సాధారణ జ్వరంతో బాధపడుతూ వైద్యశాలలో 40 మంది వైద్యం పొందుతున్నట్లు తెలుసుకున్నారు. ఒక్కొక్కరి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని, వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగమంతా మీ కొరకే పని చేస్తుందని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. తక్షణమే కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్తారన్నారు. డెంగ్యూ అనుమానిత కేసులతో వైద్యం పొందుతున్న వారిని సైతం కలిసి ధైర్య పరిచారు. జ్వరంతో బాధపడుతున్న రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. రోగులను పరామర్శించిన తదుపరి వైద్య అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 170 ర్యాపిడ్ టెస్టులు చేశామని, ఎనిమిది మందికి డెంగ్యూ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఒక కేసు నమోదైన ప్రాంతము నుండి అర కిలోమీటర్ వరకు పూర్తిస్థాయిలో దోమల ఉత్పత్తి అరికట్టడం, లార్వా





నిర్మూలన, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తాగునీరు కలుషితం లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతాలలో తక్షణమే వైద్య సేవలు, జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. వైద్య సహాయక చర్యలపై ఆరా తీశారు. రోగుల పట్ల ఆప్యాయంగా, శ్రద్ధ వహించాలన్నారు. జ్వరాలు తగ్గేవరకు ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిగా భావించి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది రాత్రి, పగళ్ళు కష్టపడి పనిచేయాలన్నారు. మీ శక్తి సామర్థ్యాలు చూపించే సమయములో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అపోహలన్నీ తొలిగేలా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ పైనే ఉందన్నారు. వైద్యశాలలో 30 పడకలే ఉండగా 40 మందికి పైగా రోగులు వైద్యం పొందుతున్నారని డాక్టర్లు చెప్పడంతో తక్షణమే బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జ్వరాలు ప్రభలకుండా దోమల నియంత్రణకు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఏలూరులో ఘనంగా 11వ జాతీయ చేనేత దినోత్సవం

చేనేత వస్త్రాలను ధరించండి..ప్రాచీన కళను కాపాడండి..
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ..




ఏలూరు .భారత దేశ సాంస్కృతిక వారసత్వానికి చేనేతరంగం చిహ్నంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం జిల్లా చేనేత మరియు జౌళి శాఖ, ఏలూరు వారి అధ్వర్యం లో 11వ జాతీయ చేనేత దినోత్సవరం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జెండాఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు. ఏలూరు నగరములోని ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయము వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేతకు గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మన చేనేత వస్త్రాలకు చేనేత వస్త్రాలు మనజాతి కెంతో గర్వకారణమని అన్నారు. ఈ రంగంలో మహిళలు కూడా ఎక్కువ మంది ఉన్నారన్నారు.మన దేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలుస్తున్న చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలన్నారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మన దేశంలో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు చేనేత రంగమే ఉపాధికల్పిస్తుందన్నారు.మన చేనేత కళాకారుల నేత వస్త్రాలు ఖండాంతర ఖ్యాతి గడించాయన్నారు.ప్రజలు చేనేత ఉత్పత్తులను వాడేలా ప్రోత్సహించడం చేనేత కార్మికులకు మద్ధతు కల్పించడం ఈరోజు ముఖ్యమన్నారు.చేనేత రంగానికి బలమైన ఉతమిచ్చేందుకు ప్రభుత్వం అనేక కొత్త పథకాలు ప్రారంభించించదన్నారు.

# మార్గదర్శిగా నమోదు స్వచ్ఛందమే..

ఇప్పటికే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులను, కొత్తగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉత్సాహం కనపరిచే వ్యక్తులను ఒకే తాటిపైకి తీసుకువచ్చే కార్యక్రమమే మార్గదర్శిగా నమోదు...
మార్గదర్శిగా నమోదు కావాలని ఏ ఒక్కరు ఒత్తిడి చేయరు, చేయకూడదు..
సమాజంలో పేద వర్గాలకు పి-ఫోర్ ద్వారా చేకూరనున్న లబ్ధికి ఎవరు అవరోధం కావద్దు..
పి-ఫోర్ పై అవగాహన లేకుండా ప్రజలకు వక్రభాష్యం చెప్పే ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు...
ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

భీమవరంఆగస్టు 07 : అత్యంత పేద వర్గాలను సమాజంలో ఆర్థికంగా, సామాజి కంగా ఉన్నతంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పిఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్నవారిని బంగారు కుటుంబాలుగా నామకరణ చేసి, సేవా హస్తం అందించే వారిని మార్గదర్శిలుగా పిలవడం జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతోందన్నారు. మార్గదర్శిలు నమోదుకు ఏ విధమైన ఒత్తిడి లేదన్నారు. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గితేనే సమాజానికి హితువుగా ఉంటుందనే ఉద్దేశంతోనే పి4 ను చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు బంగారు కుటుంబంలో సాయం పొందినవారే రేపు మార్గదర్శిగా కావచ్చు అన్నారు. మార్గదర్శిలుగా నమోదైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వనరులు సమకూర్చుడం లేదా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆ కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడం, తదితర మార్గాల ద్వారా సహాయాన్ని, సేవలను అందజేయవచ్చు అన్నారు. పి4 కార్యక్రమంపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్ఆర్ఐ లు,




పారిశ్రామికవేత్తలు, వైద్యులు, పెద్ద అక్వా రైతులు, భూస్వాములు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యములు, ఇతర ఆర్థికంగా ఉన్నత వర్గాలకు చెందిన వారికి గత 15 రోజులుగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పి4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ పూర్తి అవగాహన కలగచేయడం జరుగుచున్నదన్నారు. ఈ అవగాహన సమావేశాలలో భాగంగా జన్మభూమికి, వారు నివసించే ప్రాంతానికి, పేద వర్గాలకు సేవ చేయాలనే ఆలోచన కలిగిన వారు మార్గదర్శులుగా నమోదు కావచ్చని సూచించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ కూడా నిర్బంధంగా మార్గదర్సులుగా నమోదు కావాల్సిన అవసరం లేదన్నారు. ఆర్థికంగా ఉన్నత స్తితిలో ఉన్నావారు, లేక వారి ఇష్టనుసారం స్వచ్ఛందంగా మార్గదర్సులుగా నమోదు చేసుకోని వారికీ నచ్చిన బంగారు కుటుంబములనే దత్తతు తీసుకోవచ్చని సూచించారు. ఆసక్తి కలిగిన వారు మార్గదర్శకులుగా http://zeropover-typ4.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు కావచ్చునని సూచించారు. మార్గదర్శిగా వివిధ రకాల సేవలను అందించవచ్చని, ఆర్థికంగా ఒక్కటే కాదని, సేవా తత్పరతతో చేసే ఏ కార్యక్రమం అయినా నిర్వహించవచ్చు అన్నారు. ఒక సారి వెబ్ సైట్ లోని సేవలను పరిశీలిస్తే ఏ సేవలను మీరు ఎంచుకోవచ్చునో అవగాహన వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పి4 ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒక లక్ష్యంతో చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యాన్ని వక్రీకరించి ఎవరు ప్రచారం చేయవద్దని ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# ఏపీలోని ఆ జిల్లా విభజన.. కొత్త మండలం ఏర్పాటు, ఏం పేరు పెట్టారంటే!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో జిల్లాల పేర్లు మార్పు, నియోజకవర్గాల విలీనంపై కూడా చర్చ జరిగింది. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాలో వై. రామవరం మండలం విభజనకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. గిరిజనుల చిరకాల కోరిక నెరవేరుస్తూ.. వై. రామవరం మండలాన్ని రెండుగా విభజించనున్నారు. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ మండలాన్ని విభజిస్తే గిరిజనులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ కేబినెట్‌లో జిల్లాల పేర్లు మార్పు, నియోజకవర్గాల విలీనం వంటి ప్రతిపాదనలపై చర్చించారు. నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని మంత్రులకు సూచించారు. దీని కోసం వేసిన మంత్రివర్గ ఉపసంఘం పనిని వేగవంతం చేయాలన్నారు. గతంలో ఉన్న గందరగోళ పరిస్థితులకు త్వరగా తెరదించాలన్నారు. కొన్ని జిల్లాల పేర్లు మార్చాలని, కొన్ని నియోజకవర్గాలను పక్క జిల్లాల్లో కలపాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో ఏపీలో ఓ కొత్త మండలం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది.అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు వై రామవరం మండలాన్ని ఎగువ వై.రామవరం, దిగువ రామవరం అనే పేర్లతో రెండు మండలాలుగా విభజించేలా.. త్వరలో ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి కేబినెట్ నుంచి అనుమతి వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై.రామవరం మండల ప్రజలకు ఇది చిరకాల కోరిక.. మొత్తానికి ప్రభుత్వం నెరవేర్చింది. వై.రామవరం మండల కేంద్రానికి వెళ్లాలంటే గిరిజనులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త మండలం ఏర్పాటు చేయాలని ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. 2017లో గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ హామీ ఇచ్చారు.. అప్పుడే ఈ మండలాన్ని విభజించి కొత్తగా మరో మండలం ఏర్పాటు చేస్తామన్నారు.. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. 2019లో ప్రభుత్వం మారిపోవడంతో ఈ ప్రక్రియ జరగలేదు.ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమావేశం నిర్వహించాగా.. మరోసారి వై.రామవరం మండలం విభజన గురించి చర్చజరిగింది. ఈ మేరకు వై.రామవరం మండలాన్ని రెండుగా విభజించాలని ప్రతిపాదించారు. వై.రామవరం అప్పర్ (ఎగువ)ను మండల కేంద్రంగా కొనసాగించాలని.. ఇందులో ఆరు పంచాయతీలు ఉండేలా ప్లాన్ చేశారు. వై.రామవరం లోయర్ (దిగువ)కు గుర్తేడును కేంద్రంగా చేయాలని ప్రతిపాదించారు.. దీని పరిధిలో 11 పంచాయతీలు ఉంటాయి. కేబినెట్‌లో గ్రీన్‌సిగ్నల్ రావడంతో.. వై రామవరంను విభజించి కొత్త మండలం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభంకానుంది. వై.రామవరం చేరుకోవడానికి గిరిజనులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు కొత్త మండలం ఏర్పాటు చేయనున్నారు.

# ఇదేందయ్యా ఇది..

## బర్త్ సర్టిఫికెట్ అప్లయ్ చేస్తే డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన్రు, ఘోరం..!





హైదరాబాద్: ఖమ్మం జిల్లా కూసుమంచి మండల ఎమ్మార్వో కార్యాలయంలో బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఒక కుటుంబానికి అధికారులు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తప్పును గుర్తించి సరిదిద్దిన సర్టిఫికెట్ ఇవ్వగా.. అందులో కూడా సరైన వివరాలు లేవు. ఇదేంటని ప్రశ్నిస్తే రెవెన్యూ అధికారి దురుసుగా ప్రవర్తించారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండల ఎమ్మార్వో కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే.. అధికారులు నిర్లక్ష్యంగా మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్) జారీ చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే.. గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి మాధవి అనే బాలిక తన బర్త్ సర్టిఫికెట్ కోసం పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది.గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డుల్లో వివరాలు లభ్యం కాకపోవడంతో.. ఆమె తల్లి మమతతో కలిసి ఆగస్టు 4న కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసింది. దరఖాస్తును పరిశీలించిన అధికారులు సర్టిఫికెట్ సిద్ధం చేసి కార్యాలయ ముద్ర వేసి వారికి అందజేశారు. అయితే మాధవి తల్లి సర్టిఫికెట్‌ను పరిశీలించగా.. అందులో బర్త్ సర్టిఫికెట్‌కు బదులు మరణ ధ్రువీకరణ పత్రం ఉన్నట్లు గమనించింది. అది చూసి ఖంగుతున్న మమత వెంటనే అధికారి వద్దకు వెళ్లింది.డెత్ సర్టిఫికెట్ జారీ చేయటంపై ఆమె సదరు అధికారిని ప్రశ్నించగా.. ఆ అధికారి ఆమె చేతిలో నుంచి సర్టిఫికెట్‌ను లాక్కుని చించేశారు. ఆ తర్వాత కంప్యూటర్‌లో సవరణలు చేసి కొత్తగా బర్త్ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. అయితే, ఆ కొత్త సర్టిఫికెట్‌లో కూడా సరైన వివరాలు నమోదు చేయలేదు. సరైన వివరాలు నమోదు చేయాలని బాలిక తల్లి కోరగా.. సంబంధిత రెవెన్యూ అధికారి ఆమెతో దురుసుగా ప్రవర్తించారని బాధితులు ఆరోపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు, ఇష్టానుసారంగా మాట్లాడారని మమత ఆవేదన వ్యక్తం చేసింది.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ రకమైన నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అనవసరమైన ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ కార్యాలయం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతున్నారు.

# ఫిలిప్పీన్స్‌కు 2 లక్షల టన్నుల తెలంగాణ బియ్యం ఎగుమతి..

తెలంగాణ బియ్యానికి దేశంలోనే కాక విదేశాల్లో కూడా మంచి డిమాండ్ ఉంది. ఈక్రమంలో విదేశాలు తెలంగా నుంచి బియ్యాన్ని ఎగుమతి చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. తాజాగా రాష్ట్రం నుంచి ఫిలిప్పీన్స్‌కు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేయడానికి ఒప్పందం కుదిరింది. ఇప్పటికే తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు 30 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేస్తున్నారు. ఫిలిప్పీన్స్‌లో తెలంగాణ సోనా రకానికి అక్కడ మంచి డిమాండ్ ఉంది. భవిష్యత్తులో మొక్కజొన్నను కూడా ఎగుమతి చేసే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే బియ్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానంలో నిలుస్తుంది. తెలంగాణ అన్నదాతలు ప్రతి సంవత్సరం వేల ఎకరాల్లో వరి సాగు చేస్తూ.. దేశానికి అన్నం పెడుతున్నారు. ఇప్పుడీ జాబితాలోకి విదేశాలు కూడా చేరుతున్నాయి. తెలంగాణ బియ్యం విదేశాలకు.. అది కూడా లక్షల టన్నుల్లో ఎగుమతి చేయనున్నారు. రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతి చేసుకునేందుకు తాజ్హాగా ఫిలిప్పీన్స్ తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. బియ్యంతో పాటుగా మొక్కజొన్నను కూడా ఎగుమతి చేయనున్నారు. ఆ వివరాలు..తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఒప్పంది కుదిరింది. అయితే ఇప్పటి వరకు ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ నుంచి 30 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశామని.. ఈ సవత్సరం మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు ఆ దేశంతో ఒప్పందం కుదిరిందని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో బుధవారం నాడు ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ మంత్రితో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు.ఈ భేటీలోఫిలిప్పీన్స్-తెలంగాణ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు.. అలానే రానున్న రోజులకి సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పండించే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్- 15048) రకం బియ్యానికి ఫిలిప్పీన్స్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. అందుకు రాష్ట్రం నుంచి ఆ బియ్యం ఎగుమతుల పరిధిని పెంచేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నామని ఉత్తమ్ చెప్పుకొచ్చారు.ఈ భేటీలో కేవలం బియ్యం ఎగుమతి గురించే కాకుండా.. తెలంగాణలో పండే మొక్కజొన్నపై కూడా ఫిలిప్పీన్స్ ప్రభుత్వం ఆసక్తి చూపించిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.ఈక్రమంలో ఫిలిప్పీన్స్‌కు బియ్యంతో పాటు మొక్కజొన్న ఎగుమతులు కూడా ప్రారంభమైతే.. ఆ దేశంతో తెలంగాణ వాణిజ్య సంబంధాలు మరింత మెరుగవుతాయని మంత్రి ఉత్తమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ మంత్రి ఫ్రాన్సిస్తో మాట్లాడుతూ.. తమ దేశానికి 20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని వెల్లడించారు. అందుకే భవిష్యత్తులో బియ్యం ఎగుమతిని మరింత పెంచేందుకు వీలుంటుందని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. అలానే ఫిలిప్పీన్స్ మంత్రిని తెలంగాణ పర్యటనకు ఆహ్వానించామని.. దానిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.ఇక బియ్యం ఉత్పత్తి విషయానికి వస్తే.. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నివేదికలు వెల్లడించాయి. ప్రభుత్వ విధానాలు, వాతావరణ అనుకూలత కారణంగా 2024-25 సంవత్సరంలో తెలంగాణలో గతంలో ఎన్నడు లేనంతగా..పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయి అని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అంచనాల్లో వెల్లడించింది.


# ఏపీలో ఒక్కొక్కరి అకౌంట్‌లో ఉచితంగా రూ.లక్ష జమ చేశారు.. వారందరికి ప్రతి ఏటా ఇస్తారు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో కీలకమైన హామీని ప్రభుత్వం నెరవేర్చింది. ఈ మేరకు ఒక్కో బ్యాంక్ అకౌంట్‌లో లక్ష రూపాయల చొప్పున జమ చేసింది. ఈ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ ఎంచుకున్న 72 మంది హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం అందింది. 2025లో యాత్రికులు తక్కువగా ఉండటంతో రద్దయిన ఎంబార్కేషన్ పాయింట్‌ను సీఎం చంద్రబాబు చొరవతో కేంద్రం పునరుద్ధరించింది. మక్కాకు వెళ్లే యాత్రికులకు అదనపు ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో కీలకమైన హామీని అమలు చేసింది. ఈ మేరకు ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.లక్ష చొప్పున జమ చేసింది. విజయవాడ నుంచి హజ్ యాత్రికులు 72 మంది బ్యాంక్ అకౌంట్‌లలో రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం జమ చేశారు. రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా ఈ విషయాన్ని తెలిపారు. 2025లో విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారు ఎక్కువమంది లేరు.. ఈ క్రమంలో విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్‌ను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు.. ఎంబార్కేషన్ పాయింట్ కేటాయించాలని కోరారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం విజయవాడకు మళ్లీ ఎంబార్కేషన్ పాయింట్‌ను పునరుద్ధరించిన సంగతి తెలిసిందే. ఏపీ ప్రభుత్వం హజ్ యాత్రికులకు రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం చేయడంపై ఆంధ్రప్రదేశ్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరఫున రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ స్వాగతించారు.. హర్షం వ్యక్తం చేశారు.అయితే విజయవాడ నుంచి మక్కా వెళ్లే ముస్లిం యాత్రికులకు అదనంగా రూ.70 వేలు ఖర్చు అవుతోంది. ఈ క్రమంలో ఆ ఆర్థికసాయాన్ని ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఏపీ ప్రభుత్వం భరిస్తోంది. ఈ మేరకు మక్కాకు వెళ్లే యాత్రికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేందుకు ప్రయత్నించాలని.. రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా సూచించారు. ఏపీ ప్రభుత్వం 72మందికి మంగళవారం నిధుల్ని విడుదల చేసేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. మరుసటి రోజైన బుధవారం డబ్బులు వారి అకౌంట్‌లలో జమ చేశారు. అంతేకాదు హజ్-2026 యాత్రకు సంబంధించి.. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూడా ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం అందిస్తామని ఏపీ మంత్రి ఫరూక్ తెలిపారు. ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారు మొదటి ప్రాధాన్యంగా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకోవాలని సూచించారు.గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేశారు.. దేశవ్యాప్తంగా మొత్తంగా 17 అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఎంబార్కేషన్ పాయింట్లు ఉన్నాయి. విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో హజ్‌యాత్ర చేసే ముస్లింలకు ఉపయోగం కలుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటుపై కేంద్రానికి లేఖ రాశారు.. దీంతో కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌ను మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఇకపై హైదరాబాద్ నుంచి వెళ్లాల్సిన అవసరం లేదంటున్నారు. మరోవైపు హజ్ కమిటీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసింది. విజయవాడ లేదా గుంటూరు దగ్గరలో శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోస స్థలం కేటాయించాలని కోరారు. అలాగే హజ్ యాత్ర-2026 కోసం విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీలో జిల్లాల పేర్లు మార్పు, కొత్త పేర్లు.. కొత్త జిల్లాలు కూడా..

## మెయిన్ లిస్ట్ ఇదే, బాలయ్య నుంచి ఓ డిమాండ్




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుపై దృష్టి సారించింది. జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు కేబినెట్‌లో కూడా చర్చించారు.. అయితే నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల ఏర్పాటు అంశంతో పాటుగా జిల్లా ప్రధాన కేంద్రాలను మార్చాలంటూ ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు.. జిల్లాలు సరిహద్దులు, పేర్లు మార్పు.. మండలాల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తోంది. ఇటీవల ఏడుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డిలు సభ్యులుగా ఉన్నారు. తాజాగా కేబినెట్ భేటీలో జిల్లాలకు సంబంధించిన అంశాలన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ మేరకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆ కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.ఈ మేరకు జిల్లాల పేర్ల మార్పు, ప్రధాన కేంద్రాలు, డివిజన్‌లు, సరిహద్దులు, మండలాల అంశంపై కమిటీ పరిశీలన ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారట. అలసు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారా అని అడిగారట. కొత్త జిల్లాల ఏర్పాటులో గత ప్రభుత్వం కొన్ని తప్పులు చేసిందన్న చంద్రబాబు.. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారట. ఈ నెల 12 తర్వాత ఉపసంఘం సమావేశం అవుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎంకు వివరించారట. అయితే డిసెంబర్ నాటికి ఈ సమస్యల్ని ఓ కొలిక్కి రావాలని ఆలస్యం చేయొద్దని సూచించారట. ఈ ఉప సంఘం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల మార్పు, ప్రధాన కార్యాలయాల మార్పు వంటి అంశాలను పరిశీలిస్తుంది. వీటితో పాటుగా డివిజన్లు, మండలాల అంశాలను కూడా పరిశీలిస్తుంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా ఉపసంఘం పరిశీలించి నివేదికను తయారు చేయనుంది.ఏపీలో పలు కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పు, జిల్లాలు, మండలాలకు సంబంధించిన డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత ఐదేళ్లుగా వినిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో కూడా చంద్రబాబు కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలు కలిపి జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ అంశం కూడా ప్రస్తుతం తెరపైకి వచ్చిందిఅన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటి కాకుండా రాజంపేట ప్రధాన కేంద్రంగా ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాకు నర్సాపురాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.. కానీ భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించారు. ఇటు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలు అడుగుతున్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా ఇదే డిమాండ్ వినిపిస్తున్నారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కేంద్రంగా పుట్టపర్తి ఉంది.కొత్త 26 జిల్లాల్లో ఒక గిరిజన జిల్లా ఉంటుందని చెప్పిన గత ప్రభుత్వం.. రెండు జిల్లాలను ప్రకటించింది. పాడేరు ప్రధాన కేంద్రం అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం ప్రధాన కేంద్రంగా మన్యం జిల్లా ఏర్పాటైంది. అయితే మన్యం జిల్లా పేరు మార్చాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. రెవెన్యూ డివిజన్ల విభజనపై కూడా వినతులు వస్తున్నాయి. వీటితో పాటుగా పలు రెవెన్యూ డివిజన్లు, మండలాల అంశాలు కూడా తెరపైకి వచ్చాయి.. వాటిని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విశాఖపట్నంలో పేకాడుతూ దొరికిపోయిన మహిళలు.. పోలీసులకు ఫిర్యాదు చేసింది ఒకరి భర్త



విశాఖపట్నం: విశాఖపట్నంలో లలితానగర్ ఏరియాలో పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆరుగుర్ని అదుపులోకి తీసుకుని.. రూ.22 వేలు సీజ్ చేశారు. ఆ మహిళల్లో ఒకరి భర్తే పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశం అయ్యింది. ఈ ఘటన స్థానికంగా హాట్ చర్చనీయాంశమైంది. వీరు కొంతకాలంగా అక్కడ పేకాడుతున్నట్లు తెలుస్తోంది.. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.%విశాఖపట్నంలో జూదం ఆడుతున్న ఆరుగురు మహిళలను పోలీసులు అరెస్ట్. లలితానగర్ ప్రాంతంలో కొందరు మహిళలు జూదం ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి దాడి చేసి ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి రూ. 22 వేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది.కొంతకాలంగా మహిళలు పేకాట ఆడుతున్నట్లు స్థానికంగా ఉండే ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే.. ఆ పేకాట ఆడుతున్నవాళ్లలో ఓ మహిళ భర్త పోలీసులకు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారట. తన భార్య రోజూ జూదం ఆడుతున్నట్లు పోలీసులకు చెప్పారట. ఆ తర్వాత ఆయనే పోలీస్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడంతోనే నాలుగో పట్టణ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి అరెస్ట్ చేశారు. ఈ పేకాట ఎపిసోడ్ స్థానికంగా సంచలనంగా మారింది. ఆడవాళ్లు పేకాట ఆడటం కామన్ అనుకున్నా.. వారిలో ఒకరి భర్త ఫిర్యాదు చేయడం ఇప్పుడు హాట్‌టాపిక్ అయ్యింది.విశాఖపట్నంలో కొంతకాలంగా ఈ మహిళలు పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కారు. వీరు గత కొంతకాలంగా ఒక బిల్డింగ్‌లో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నా రనే ఆరోపణలు వస్తున్నాయట. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేకాట ఆడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో కూడా ఇదే బిల్డింగ్‌లో పేకాట ఆడుతున్న మహిళలను పోలీసులు హెచ్చరించి వదిలేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా సరదాగా ఇళ్లలో పేకాట ఆడుకుంటారు.. కానీ వీళ్లు డబ్బులతో ఆడుతున్నట్లు తేలింది.ఏపీ పోలీసులు ఇటీవల కాలంలో డ్రోన్ సాయంతో పేకాట రాయుళ్లు, మందుబాబులో ఆటకట్టిస్తు న్నారు.. పలు జిల్లాల్లో పోలీసులకు దొరక్కుండా.. ఎక్కడో దూరంగా పొలాల్లో, దూరంగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడుతున్నారు. అయితే పోలీసులు డ్రోన్ అలా పైకి ఎగరేయగానే.. పేకాటరాయుళ్లు ఇలా దొరికిపోతున్నారు.

# బైక్‌ల అమ్మకం ద్వారా డీలర్లు ఎంత సంపాదిస్తారో తెలుసా? వాస్తవాలు తెలిస్తే షాకవ్వాల్సిందే!

వాహన షోరూమ్ నడపడం చాలా ఖరీదైనది. బైక్ డీలర్లు వాహనాల అమ్మకంపై మాత్రమే ఆధారపడరు. కానీ వారు బైక్‌తో పాటు విక్రయించే అన్ని రకాల వాహనాలు, విడిభాగాల నుండి కూడా సంపాదిస్తారు. బైక్ విడిభాగాలకు కూడా పెద్ద మార్కెట్ ఉంది..యువతలో బైక్‌ల పట్ల క్రేజ్ ఎక్కువగా కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రజలకు చాలా బైక్ ఎంపికలు ఉన్నాయి. వారు తమ బడ్జెట్ ప్రకారం.. కొత్త బైక్‌లను కొనుగోలు చేస్తారు. కానీ మీరు మీ కోసం కొత్త బైక్‌ను కొనుగోలు చేసే డీలర్‌షిప్ ఎంత లాభం పొందుతుందో మీకు తెలుసా? మీరు 125 సిసి బైక్‌ను లక్ష రూపాయలకు కొనుగోలు చేస్తే డీలర్ ఎంత లాభం పొందుతారో తెలుసుకుందాం.ఏడాది పొడవునా బైక్‌లకు డిమాండ్ ఉన్నప్పటికీ పండుగ సీజన్‌లో డిమాండ్ మరింత పెరుగుతుంది. ఈ సమయంలో డీలర్లు చాలా సంపాదిస్తారు. అదే సమయంలో కొత్త మోడల్ రాకతో డిమాండ్ మరింత పెరిగితే, డీలర్లు బైక్ ప్రీ-బుకింగ్ ద్వారా కూడా లక్షలు సంపాదిస్తారు. బైక్ కంపెనీ, మోడల్, ఇంజిన్ ప్రకారం లాభం మారుతుంది. డీలర్‌కు బైక్‌ల నుండి మాత్రమే కాకుండా అనేక మార్గాలు ఉన్నాయి.బైక్ కంపెనీలు బైక్ మోడల్, ఇంజిన్ కెపాసిటీ ప్రకారం డీలర్‌కు కమీషన్ అంటే మార్జిన్‌ను నిర్ణయిస్తాయి. మీడియా నివేదికల ప్రకారం, డీలర్‌కు లక్ష రూపాయల విలువైన బైక్‌పై సగటున 10 నుండి 15 శాతం మార్జిన్ లభిస్తుంది. బైక్ ధర లక్ష రూపాయలు అయితే డీలర్ రూ. 10 నుండి 15 వేల వరకు లాభం పొందవచ్చు. బైక్ ఎంత ఖరీదైనది ఉంటే డీలర్ అంత ఎక్కువ లాభం పొందుతాడు.వాహన షోరూమ్ నడపడం చాలా ఖరీదైనది. బైక్ డీలర్లు వాహనాల అమ్మకంపై మాత్రమే ఆధారపడరు. కానీ వారు బైక్‌తో పాటు విక్రయించే అన్ని రకాల వాహనాలు, విడిభాగాల నుండి కూడా సంపాదిస్తారు. బైక్ విడిభాగాలకు కూడా పెద్ద మార్కెట్ ఉంది.మీరు యాక్సెసరీస్ తో కూడిన కొత్త బైక్ కొనుగోలు చేస్తే డీలర్ యాక్సెసరీస్ ధరను దాని ఎక్స్-షోరూమ్ ధరకు జోడిస్తాడు. దీని నుండి వారు 1 వేల నుండి 1500 రూపాయల వరకు సంపాదిస్తారు. ఇది మాత్రమే కాకుండా డీలర్ బైక్ లోన్ అగ్రిమెంట్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్‌పై కమీషన్ కూడా సంపాదిస్తాడు.

# భారత్-చైనా-రష్యా కలిస్తే అమెరికా పరిస్థితి ఏంటి?



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై 50 శాతం సుంకాలు విధిస్తానని బెదిరించిన నేపథ్యంలో ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో భారత్, చైనా, రష్యా దేశాల మధ్య పెరుగుతున్న సహకారంపై చర్చ జరుగుతోంది. ఈ మూడు దేశాలు వాణిజ్యపరంగా ఒక కూటమిగా ఏర్పడితే ఆ కూటమి ప్రపంచాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం. ఇప్పటివరకు ప్రపంచంపై అమెరికా, ఐరోపా ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే ఈ కూటమి ఏర్పడితే ఆ ఆధిపత్యానికి గట్టి సవాలు విసిరే అవకాశం ఉంది.

ట్రంప్ సుంకాల బెదిరింపుల ప్రభావం

ట్రంప్ ప్రకటన ప్రకారం.. భారతీయ వస్తువులపై ఆగస్టు 27 నుంచి 50 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి. అయితే దీని వల్ల భారత్ కంటే అమెరికాకే ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే సుంకాల కారణంగా అమెరికాలో భారతీయ వస్తువుల ధరలు పెరిగి, ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఈ చర్య భారత్-అమెరికా మధ్య సంబంధాలను దెబ్బతీసే అవకాశం ఉన్నప్పటికీ, భారత్ ప్రజలపై దాని ప్రభావం తక్కువగా ఉంటుంది.

భారత్-చైనా-రష్యా కూటమి ప్రపంచాన్ని ఎలా మార్చగలదు?

ట్రంప్ చర్యల వల్ల భారత్-అమెరికా సంబంధాలు దెబ్బతిని, అదే సమయంలో భారత్, చైనా, రష్యా కలిసి ఒక కూటమిగా ఏర్పడితే ప్రపంచంలో అనేక కీలక మార్పులు చోటుచేసుకోవచ్చు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన నేపథ్యంలో ఈ మూడు దేశాలు ఆర్థికంగా ఏకం కావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ మూడు దేశాలు ఒక కూటమిగా ఏర్పడితే ఇప్పటివరకు ప్రపంచంపై ఉన్న అమెరికా-ఐరోపా ఆధిపత్యానికి గట్టి సవాలు ఎదురవుతుంది. దీనితో ఆసియా మార్కెట్ ప్రపంచ స్థాయిలో తన ప్రాబల్యాన్ని పెంచుకుంటుంది.

డాలర్ ఆధిపత్యానికి ముప్పు

ప్రస్తుతం అమెరికన్ డాలర్ ప్రపంచంలో ప్రధాన కరెన్సీగా ఉంది. అయితే ఈ మూడు దేశాలు తమ వాణిజ్యాన్ని రూపాయి, యువాన్, రూబుల్ వంటి తమ సొంత కరెన్సీలో నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ కూటమి ఏర్పడితే ఒక కొత్త కరెన్సీ లేదా చెల్లింపు వ్యవస్థను రూపొందించి డాలర్‌కు సవాలు విసిరే అవకాశం ఉంది.

కొత్త వాణిజ్య వ్యవస్థ

ఈ మూడు దేశాలు కలిసి ఒక ఆసియా వాణిజ్య నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయగలవు. దీని ద్వారా ముడిసరుకు, తయారీ, సాంకేతికతను పంచుకోవడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చగలవు.

రక్షణ, సాంకేతికతలో బలోపేతం

చైనా బలమైన తయారీ శక్తి, భారత్ నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ఐటీ సామర్థ్యం, రష్యా అధునాతన సాంకేతికత కలగలిస్తే రక్షణ, సాంకేతిక రంగాలలో ఈ కూటమి ఒక అపారమైన శక్తిగా ఉద్భవించగలదు.

గ్లోబల్ సప్లై చైన్‌పై ప్రభావం

ఈ కూటమి ఏర్పడితే ప్రపంచ దేశాలు పశ్చిమ దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. ప్రపంచంలోని మిగిలిన దేశాలు భారత్-చైనా-రష్యాతో వాణిజ్యం చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపవచ్చు. తద్వారా గ్లోబల్ సప్లై చైన్‌లో మార్పులు వస్తాయి.

ఈ కీలక కూటమి సాధ్యమేనా?

ఈ మూడు కీలక దేశాల కూటమి ఏర్పడటం ప్రస్తుతం అంత సులభం కాదు. దీనికి అనేక రాజకీయ, సామాజిక, భౌగోళిక కారణాలు ఉన్నాయి. భారత్, చైనాల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలు, పరస్పర అపనమ్మకం ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అలాగే భారత్ బహుళ అలీన విధానాన్ని అనుసరిస్తుంది.. అంటే అన్ని దేశాలతో సమానమైన సంబంధాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ప్రస్తుతానికి ట్రంప్ సుంకాల బెదిరింపుల వల్ల అమెరికాకు జరిగే నష్టం కంటే భారత్‌కు పెద్దగా నష్టం ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే ఈ సుంకాల బెదిరింపులు ఎక్కువ కాలం నిలబడకపోవచ్చని చెబుతున్నారు.

# తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్.. ఈ ప్రాంతాల్లో కొత్తగా 10 మార్కెట్ యార్డులు



హైదరాబాద్: తెలంగాణలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం 10 కొత్త మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. దీంతో రాష్ట్రంలో యార్డుల సంఖ్య 207కు చేరుతుంది. ఈ నిర్ణయం రైతులకు మెరుగైన ధరలు, తక్కువ రవాణా ఖర్చులు, పంట నిల్వ సౌకర్యాలు వంటి అనేక ప్రయోజనాలను చేకూరుస్తుంది. అదనంగా.. మరో ఐదు మార్కెట్ యార్డుల ఏర్పాటు ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. త్వరలో 10 కొత్త మార్కెట్ యార్డులకు తుది ఉత్తర్వులు జారీ చేయనుంది. దీంతో రాష్ట్రంలో మార్కెట్ యార్డుల సంఖ్య 197 నుండి 207కి చేరుతుంది. కొత్త మార్కెట్ యార్డులను నాగర కర్నూల్ జిల్లా కోడేరు, అదే జిల్లా లోని పెద్దకొత్తపల్లి, పెద్దపల్లి జిల్లా ఎలిగేడు, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి, వనపర్తి జిల్లా పానగల్, వీపనగండ్ల, ఖిలాఘన్పూర్, గోపాల్‌పేట, ఖమ్మం జిల్లా మత్కేపల్లి, నల్గొండ జిల్లా దామరచర్లలో వీటి ఏర్పాటుకు ఇప్ప టికే ప్రాథమిక, తుది నోటిఫికేషన్లను వ్యవసాయశాఖ అధికారులు జారీ చేశారు. ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కానందున తాజాగా తుది ఉత్తర్వులను జారీ చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ 10 మార్కెట్ యార్డులు కాకుండా మరో ఐదు మార్కెట్ యార్డుల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.కాగా, కొత్త మార్కెట్ యార్డుల ఏర్పాటుతో రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. మార్కెట్ యార్డులు రైతులకు తమ పంటలను నేరుగా కొనుగోలుదారులకు విక్రయించడానికి ఛాన్స్ కల్పిస్తాయి. దీని వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గుతుంది, తద్వారా రైతులు తమ ఉత్పత్తులకు మరింత మెరుగైన ధరలు, ఎక్కువ లాభాలు పొందగలుగుతారు. యార్డులలో సరైన పోటీ వాతావరణం నెలకొని, రైతులకు మంచి రేట్లు లభిస్తాయి. మార్కెట్ యార్డుల్లో జరిగే లావాదేవీలన్నీ ప్రభుత్వ పర్యవేక్షణలోనే ఉంటాయి. పంటల తూకం, నాణ్యత పరీక్షలు, ధరల నిర్ణయం వంటి ప్రక్రియలు పారదర్శకంగా జరుగుతాయి. దీనివల్ల మోసాలు, అన్యాయాలు జరిగే అవకాశాలు తగ్గుతాయి. అంతేకాకుండా, యార్డులలో భద్రతా ఏర్పాట్లు ఉండటం వల్ల రైతులు తమ ఉత్పత్తుల భద్రత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. చిన్న గ్రామాల్లోని రైతులు తమ పంటలను దూర ప్రాంతాల్లో ఉన్న మార్కెట్ యార్డులకు తరలించడానికి అధిక ఖర్చు, సమయం వెచ్చించాల్సి వచ్చేది. కొత్త యార్డులు వారి గ్రామాల సమీపంలోనే ఏర్పాటు కావడం వల్ల రవాణా ఖర్చులు, సమయం ఆదా అవుతాయి. మార్కెట్ యార్డులలో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, నాణ్యత పరీక్షా కేంద్రాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ సౌకర్యాలు పంట ఉత్పత్తులను ఎక్కువ కాలం నిల్వ చేసుకోవడానికి, మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవడానికి రైతులకు సహాయపడతాయి.

# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీపై కీలక అప్డేట్.. 56 గ్రామాలు, మరో వారంలో అందుబాటులోకి..!




హైదరాబాద్: హైదరాబాద్ విశ్వనగరంగా వేగంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక హంగులతో ఫోర్త్ సిటీని నిర్మించేందుకు రెడీ అయింది. దీని కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖీజణూ%) ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. 765 చదరపు కిలోమీటర్ల పరిధిలో రంగారెడ్డి జిల్లాలోని 56 గ్రామాలు దీని పరిధిలోకి వస్తాయి. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ అథారిటీ భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తుంది. ఫ్యూచర్ సిటీ విస్తరణతో భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది.హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మౌళిక సదుపాయాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందుబాలో భాగంగా.. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా అత్యాధునిక హంగులతో కూడిన ఫోర్త్ సిటీ ( ఫ్యూచర్ సిటీ)ని నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖీజణూ%) ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ దాదాపుగా పూర్తయింది. ఈ కొత్త అథారిటీ సేవలు మరో వారంలో అందుబాటులోకి రానున్నాయి.765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ కొత్త అథారిటీ పనిచేయనుంది. రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల్లోని 56 గ్రామాలు దీని పరిధిలోకి వస్తాయి. ఆమన్‌గల్, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, కందుకూరు, మహేశ్వరం, మంచాల, యాచారం మండలాల్లోని గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 36 హెచ్ఎండీఏ గ్రామాలు, 20 టీడీసీపీ గ్రామాలు ఉన్నాయి. %ఖీజణూ%కి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, మున్సిపల్ శాఖ మంత్రి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. పలు ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యదర్శులను సభ్యులుగా నియమించారు. ఈ అథారిటీ కోసం మొత్తం 36 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.ఇప్పటికే ఐఏఎస్ అధికారి శశాంక్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ప్లానింగ్ అదనపు డైరెక్టర్‌గా టీడీసీపీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. చీఫ్ ఇంజినీర్, సూపరింటెండెంట్ ఇంజినీర్ వంటి ఇతర కీలక పోస్టులకు నియామకాలు జరుగుతున్నాయి. ఎఫ్‌సీడీఏ సేవలు అందుబాటులోకి వచ్చాక, దాని పరిధిలోని భవన నిర్మాణాలు, లేఅవుట్‌లకు సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీడీఏ నేరుగా జారీ చేస్తుంది. ప్రస్తుతం ఈ బాధ్యతలను హెచ్ఎండీ, టీడీసీపీ నిర్వహిస్తున్నాయి.ఎఫ్‌సీడీఏ కోసం ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా దరఖాస్తులు నేరుగా ఎఫ్‌సీడీఏ కార్యాలయానికి చేరుకుంటాయి. హెచ్ఎండీఏ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు అవతలి ప్రాంతాలకు వర్తించే నిబంధనలే ఎఫ్‌సీడీఏ ప్రాంతానికి కూడా వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో హైదరాబాద్ మహానగరం మరింత విస్తరించడం, అభివృద్ధి చెందడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు పెరిగే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు.

# మందు బాబులకు బంపరాఫర్ - మద్యం కొంటే ఇక, ప్రభుత్వం తాజా నిర్ణయం..

అమరావతి :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం రెవిన్యూ పెంచుకునే మార్గాలకు ఆమోద ముద్ర వేసింది. కొత్త బార్ల పాలసీతో పాటుగా మందుబాబులకు ఊరటనిచ్చే నిర్ణయం వెల్లడించింది. వీటితో పాటుగా నూతన బార్ పాలసీలో భాగంగా వైన్ షాపుల తరహాలో బార్లలోనూ కల్లుగీత కార్మికులకు 10 శాతం కేటాయించాలని ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చి ప్రోత్సహించాలని తీర్మానించింది.ఏపీ ప్రభుత్వం నూతన బార్ పాలసీకి ఆమోదం తెలిపింది. కాగా, సుదీర్ఘ కాలంగా ఎక్సైజ్ శాఖ వేచి చూస్తున్న నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బార్ షాపులకు అనుబంధంగా పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలనే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్స్ పైన గతంలో మంత్రివర్గ ఉప సంఘం ఆమోదం తెలపలేదు. అయితే.. ఎక్సైజ్ శాఖ ఈ ప్రతిపాదన పైన పలుమార్లు ప్రభుత్వానికి వినతులు పంపింది. ఇప్పటికే మద్యం షాపుల వద్దనే తాగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో, పర్మిట్ రూమ్స్ కు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనికి తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో ఆమోద ముద్ర వేసారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా ఉండేందుకే పర్మిట్ రూములు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. ఇక.. బార్ల పాలసీ పైన పలు నిర్ణయాలు తీసుకున్నారు. బార్ లైసెన్స్ ఫీజును రూ.5 లక్షలుగా నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు బార్ల వేళలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, నూతన బార్ పాలసీ 2025 సెప్టెంబర్ 1 నుంచి 2028 ఆగస్టు 31వ తేదీ వరకు అమలులో ఉంటుంది. ఏపీవ్యాప్తంగా 840 బార్లకు లైసెన్సులు ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నారు. గతానికి భిన్నంగా ఈసారి లాటరీ విధానాన్ని తీసుకురానున్నారు. పారదర్శకత కోసం మార్గాన్ని ఎంచుకున్నారు.ఇదే సమయంలో తమ వృత్తిలో ఉన్నవారికి జీవనోపాధిని మరింత స్థిరంగా మార్చేందుకు 50 శాతం రాయితీతో బార్ లైసెన్స్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. 10 శాతం రిజర్వేషన్ కూడా కల్పించనుంది. ఈసారి లైసెన్స్ ఫీజులను సమతుల్యంగా, వ్యాపారధారుల సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయించారు. జనాభా 50 వేల లోపు ఉంటే లైసెన్సు ఫీజు రూ.30 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల లోపు అయితే రూ.55 లక్షలు, 5 లక్షల పైగా జనాభా ఉన్న నగరాల్లో రూ.75 లక్షలు నిర్ణయించారు. పట్టణ స్థాయి, జనాభా పరిమాణం బట్టి వ్యాపార ఫీజులు ఖరారు చేసారు. కొత్త పాలసీలో బార్లకు ఉదయం 10 నుంచి రాత్రి 11 వరకు పని చేయడానికి అనుమతి లభించింది. పాలసీ అమలులోకి వచ్చే ముందు గ్రీన్ పీరియడ్ పాటించనున్నారు.

# హైదరాబాద్‌లోని ఈ కొండలు, గుట్టలు సేఫ్.. త్వరలోనే వీటి చుట్టూ కంచె..



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికి కూడా కొండలు, గుట్టలు ఉన్నాయి. వాటి పరిరక్షణ కోసం కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఎంతో కృషి చేస్తుంటాయి. అయితే కొన్ని సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థలు వాటిని అక్రమార్కుల బారి నుంచి కాపాడలేరు. అలాంటి వారికి ఆశాదీపం హైడ్రా. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్.. నగరంలోని కొండలు, గుట్టల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఆ వివరాలు..హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. నగరంలోని గండిపేట మండలంల, పుప్పాలగూడ పరిధిలోని సుమారు 200 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగంలోకి దిగారు. బుధవారం నాడు రంగనాథ్ పుప్పాలగూడ వెళ్లి.. అక్కడ ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వం స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడటానికి గాను కీలక నిర్ణయం తీసుకున్నారు. దాని చుట్టూ కంచె ఏర్పాటు చేస్తామని రంగనాథ్ తెలిపారు. ఈక్రమంలో ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. అక్కమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేయకుండా కాపాడేందుకు.. వారి బారి నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడే పనిలో హైడ్రా ముందుకు సాగుతుందన్నారు. పుప్పాల గూడలో సుమారు 200 ఎకరాలకు పైగా సర్కార్ భూములు ఉన్నాయి. వాటిని కబ్జాల పాలు గాకుండా చూడటం కోసం.. కంచె ఏర్పాటు చేస్తామని రంగనాథ్ తెలిపారు. అలానే పుప్పాలగూడలో దేవాలయాలకు, దర్గాకు ఇచ్చిన 10 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలిస్తామని తెలిపారు. ఆ భూమికి కూడా హద్దులు నిర్ణయించి త్వరలోనే కంచెలు వేస్తామని రంగనాథ్ స్థానికులకు హామీ ఇచ్చారు.ఈసమయంలోనే సేవ్ రాక్స్ సొసైటీ ప్రతినిధులు 452/1, 454/1 సర్వే నంబర్లలో ఉన్న కొండలను కాపాడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన.. ఎంతో ఎత్తుగా, సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, సంవత్సరాల చరిత్ర గల కొండలను మనం కాపాడితేనే.. ప్రకృతిని పరిరక్షించిన వాళ్లమవుతామని తెలిపారు. అలానే ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని.. వాటిని కూడా పరిశీలిస్తామని ఆయన తెలిపారు.హైడ్రా కమిషనర్ పర్యటన సందర్భంగా స్థానికులు భగీరథమ్మ చెరువును కూడా పరిరక్షించాలని కోరారు. అయితే హైడ్రా గతంలోనే భగీరథమ్మ చెరువు కబ్జాలపై చర్యలు తీసుకుంది. ఖాజాగూడ మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న భగీరథమ్మ చెరువు శిఖం స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని గుర్తించారు. వెంటనే హైడ్రా అధికారులు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి.. చెరువులో మట్టి పోసి చదును చేస్తున్న వారిని, జేసీబీ ఓనర్ సురేష్‌ను అరెస్ట్ చేశారు.హైడ్రా పని తీరుపై కేంద్రం కూడా ప్రశంసలు కురిపించింది. కొన్ని రోజుల క్రితం కేంద్ర బృందం అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను సందర్శించింది. చెరువు అభివృద్ధి గురించి దశల వారీగా వివరాలు తెలుసుకుంది. ఒకప్పుడు చెత్త, చెదారంతో నిండిన ప్రాంతం.. ఇప్పుడిలా చెరువులా రూపాంతరం చెందడాన్ని చూసి ఆశ్చర్యపోయింది. హైడ్రా కృషిని ప్రశంసించింది.

# Swami Prasad Maurya, Ex-UP Minister, Attacked During Public Event In Raebareli

Swami Prasad Maurya, the National President of Apna Samaj Party, faced an unexpected attack in Raebareli. During a public event, an individual approached him under the guise of garlanding and then slapped him from behind. This incident has sparked significant discussion and concern.Following the slap, Maurya's supporters quickly apprehended the attacker. They retaliated by beating him before handing him over to the local police. The situation escalated into chaos as security personnel intervened to manage the disorder.Maurya, a former UP Cabinet minister, was visiting Civil Lines in Raebareli when this incident occurred. As he was being welcomed with garlands by his supporters, an unidentified man attacked him from behind. His security team promptly responded by subduing the assailant.In response to this attack, Maurya criticised Chief Minister Yogi Adityanath's government. He accused them of allowing lawlessness and giving undue freedom to "Thakurs" and hooligans. He further alleged that Karni Sena members were responsible for the attack.The police present at the scene attempted to restore order amid the commotion. However, they have not yet confirmed who was behind the assault on Maurya. The incident has since become a topic of widespread discussion due to its implications on law and order.The attack on Swami Prasad Maurya highlights concerns about safety during public events. It also raises questions about political tensions in Uttar Pradesh. As investigations continue, many await clarity on the motives behind this brazen act.

## Cameras Smashed, Stones Hurled: YouTubers Assaulted In Dharmasthala



A video circulating on Instagram has sparked widespread attention, allegedly showing a group of people in Dharmasthala confronting YouTubers covering the ongoing mass burial investigation. In the viral video, a group - referred to by some online users as the 'D Gang' - is seen confronting individuals who alleged they had disrespected the Dharmasthala temple.According to reports, the victims of the confrontation include Ajay Anchan, Abhishek, Vijay, and one more person whose identity is yet to be confirmed.The attack occurred while Youtubers were filming near one of the investigation sites. Eyewitnesses said several members of the 'D Gang' confronted Youtubers and pelted stones at them. The attackers not only assaulted the YouTubers but also completely damaged their camera.According to reports, the 'D Gang' refers to a group of auto-rickshaw drivers in Dharmasthala who have the letter 'D' painted on their vehicles. Initially meant to represent the Dharmasthala community, the label has now become controversial amid growing scrutiny of their actions.In another viral video circulating online, some auto drivers can be seen saying, "Yes, we are the 'D Gang'," and claiming they wear the tag with pride. Speaking to a local channel, one of them said, "We are here to protect our people. We act as private security."After the assault, the injured YouTubers were taken to a private hospital in Ujire for treatment. As the situation grew tense, a crowd began to gather at the scene, prompting police to carry out a mild lathi charge to disperse them.Security measures have since been stepped up in Dharmasthala to prevent further unrest. Police presence has been increased in the area, and an investigation is currently underway to identify and locate the attackers.Meanwhile, the Special Investigation Team (SIT) had resumed digging at spot no. 14 in connection on Wednesday with the ongoing Dharmasthala mass burial case, where human remains were discovered on August 4. According to officials, the remains included a skull, a saree, and a pair of male slippers, found under a tree approximately 80 meters from spot no. 11. This location was not part of the original 13 sites identified by the whistleblower. The discovery was made accidentally when the complainant was guiding SIT officials to another area. It has since been officially marked as spot no. 14.Out of the 13 locations previously marked, 12 spots have already been excavated, and human remains were earlier found at spot no. 6 on July 31. On August 5, digging at spot no. 11 and 12 did not yield any findings. The exhumation at spot no. 13 remains pending, with no explanation yet from the authorities. The presence of local groups like the 'D Gang' near active dig sites has added a new layer of complexity to an already sensitive investigation.

## RBI Holds Key Rate At 5.5% Amid Trump's Tariff Threats Over Russian Trade




India's central bank, the Reserve Bank of India (RBI), has opted to maintain its benchmark policy rate at 5.5%, following heightened trade tensions with the United States. The decision, announced Wednesday, came amid growing threats from U.S. President Donald Trump to impose higher tariffs on India over its continued purchases of Russian oil and defense equipment.The RBI's move was widely anticipated, aligning with predictions from economists surveyed by Reuters. It follows an aggressive 50 basis point rate cut delivered at the central bank's previous meeting in June.RBI Governor Sanjay Malhotra said the decision to hold the rate steady was made unanimously by the Monetary Policy Committee (MPC). In his policy address, Malhotra acknowledged that although challenges in global trade persist, geopolitical uncertainties have "somewhat abated."In immediate market reaction, the Nifty 50 index slipped by 0.18%, while the Sensex registered a slight decline. Meanwhile, the rupee appreciated slightly, trading at 87.72 against the U.S. dollar.The decision comes against the backdrop of escalating tensions with Washington. On Monday, President Trump criticized India's deepening trade ties with Russia and warned of "penalties" and further tariffs, though he did not provide specific details.At the previous policy meeting, Governor Malhotra stated that with the large rate cut already implemented, there was limited room left for further monetary policy stimulus. As a result, the central bank shifted its stance from "accommodative" to "neutral," signaling a more data-dependent approach going forward.This revised stance means that the MPC will base future policy moves on incoming economic data and evolving global and domestic conditions, according to Malhotra.In a note dated July 28, analysts at Bank of America remarked that the RBI had "taken away the punchbowl" by delivering a surprise early rate cut, suggesting a period of pause in further easing. They projected that additional policy support would be considered only if there is a significant shift in macroeconomic indicators.Nevertheless, BofA analysts did not rule out the possibility of another rate cut later in 2025, potentially in the fourth quarter, depending on how the GDP growth outlook develops.India's inflation data currently supports the case for future rate cuts. Headline inflation in June dropped to a six-year low of 2.1%.On the growth front, India's economy expanded by an impressive 7.4% year-on-year in the January-March quarter, significantly exceeding the 6.7% growth forecast by Reuters-polled economists. That quarter also concluded India's 2024-25 fiscal year, which posted a full-year growth rate of 6.5%, in line with the government's projection.

## Supreme Court Seeks Election Commission's Response On 65 Lakh Voter Deletion in Bihar




The Supreme Court on Tuesday issued a notice to the Election Commission of India (ECI) seeking a response to allegations that it failed to disclose the names of over 65 lakh voters removed from Bihar's electoral rolls during a Special Intensive Revision (SIR) process. The plea was filed by the NGO Association for Democratic Reforms (ADR), which raised concerns over transparency and procedural violations in the revision process.The three-judge bench comprising Justices Surya Kant, Ujjal Bhuyan, and N K Singh took note of the allegations and directed the ECI to clarify whether the deleted voters' list was shared with political party representatives and if proper procedures were followed.Appearing on behalf of ADR, Advocate Prashant Bhushan told the court that while the ECI's draft roll mentions that 65 lakh names were omitted, no public disclosure has been made identifying those individuals. "They have said people are dead or have migrated, but they haven't revealed who. They must disclose who the 65 lakhs are - who have died, who have migrated," Bhushan argued.He further claimed that several names were removed without proper recommendations from Booth Level Officers (BLOs). "BLOs, when forwarding the forms, sometimes even mentioned that the person is not recommended for deletion," Bhushan said, questioning the reliability and legality of the revision process.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of AllCourt Probes BLO Process and Political Party CommunicationJustice Surya Kant referred to the ECI's Standard Operating Procedure (SOP), which requires that lists of deletions be made available to political party representatives at the block level. However, Bhushan countered this, stating, "They have not covered anything. And even if they shared the list with some parties, they did not mention the reasons for deletion."The counsel for the Election Commission defended the process, asserting that the draft rolls were published as required and that the ECI could provide proof of sharing the list with political representa tives.The bench asked the ECI to file a formal reply, clearly stating whether it provided political parties with lists of deleted voters and what justifications, if any, were communicated for each deletion."This is still a draft," Justice Kant noted, "and maybe the reasons will be added to the final list." He stressed the need for transparency to ensure that affected voters are informed and have the opportunity to correct errors or contest deletions.

# More Concerning For Indians!




The Trump administration has made things very tough for the Indian population. The U.S. government is starting a new visa rule from August 20, 2025, for some visitors. Under this rule, certain people applying for B-1 (business) or B-2 (tourism) visas may have to pay a refundable bond between $5,000 and $15,000. This rule is part of a 12-month pilot program.This rule is mainly for visitors from countries where many people overstay their visas or have weak background checks. A list of these countries will be posted on the official U.S. travel website at least 15 days before the rule begins.Most people will be asked to pay around $10,000, but it can be lower or higher based on the applicant's background, reason for travel, job, or family ties in the U.S. The visas will be single entry and valid for 3 months, but travelers can stay in the U.S. only for up to 30 days. They must also arrive at selected airports.If the person leaves the U.S. on time or properly applies for an extension, they will get their money back. But if they overstay, the bond will be taken by the government. This rule does not apply to countries in the Visa Waiver Program like the UK, Australia, or Japan.

# US People Call Cops While Indians Do Pooja?



The fundamental belief system and community based worship that is followed by Indians is rather very new to the United States population. But they are becoming increasingly susceptible to the same as the amount of Indian population settling in the United States is on constant rise.In this context, a shocking video has emerged as we see United States people calling the cops on an Indian household who appeared to be performing a Puja ceremony with fire.Apparently, the Indian family was performing a Pooja ceremony for the God of fire, which is a common practice in the Indian households. But this bemused the United States, people who happened to be the neighbours and they called the cops on the family.Upon arrival of the police officers established that the family members were performing a routine Pooja ceremony in their garage and the situation was de-escalated by the authorities.The video shows the Bedford Fire Department responding to the scene, only to find a peaceful religious ceremony rather than a fire hazard.This scenario underscores the importance of cultural awareness and education, as similar misunderstandings have occurred elsewhere, such as in the US, where Hindu fire rituals led to police intervention due to noise complaints and safety concerns.

# Heartbreaking: 4 Indians Die In Accident In US

In what could be considered an extremely heartbreaking incident, it is now being established that as many as four Indians have died in a car accident that happened in the United States of America.According to the latest reports coming in from the United States, 4 Indian-American senior citizens tragically died in a car accident in the United States. The victims are Dr. Kishore Divan (89), Asha Divan (85), Shailesh Divan (86), and Gita Divan (84) who were close relatives. They were traveling from Buffalo, New York to visit the famous Prabhupada's Palace of Gold in West Virginia on July 29, 2025.Their last known location was a Burger King in Erie, Pennsylvania. After that, they went missing, and their families reported it to the police. A large search operation was launched



by the authorities. Their car, a 2009 Toyota Camry, was finally found on August 2 down a steep valley near Big Wheeling Creek Road in Marshall County, West Virginia just five miles from their destination.All four were found dead at the scene. The recovery of the vehicle took hours due to difficult terrain. Police believe the car may have slipped off the road, but the exact cause is still under investigation. The Indian-American community in the U.S. is deeply saddened by this tragic incident, and local authorities are working closely with the families and the community.

# Modi's 1st Comment on Trump 50% Tariff: What He Said?



As we had reported earlier in the day, United States, president, Donald Trump has been imposing abnormal taxation policies in India as he recently communicated 25% additional tariff. This takes the total tariff of the United States on Indian products to a shocking 50%, which would largely change the trading relations between the two countries.In this context, Indian Prime Minister Narendra Modi reacted to this matter for the first time and he had a pretty nation centric statement to make during the same.Prime Minister Narendra Modi's firm stance on protecting Indian farmers from the impact of a 50% tariff imposed by the United States on Indian goods, emphasizing that the interests of farmers, fishermen, and dairy farmers are the top priority for India, despite the potential heavy price the country might have to pay.This statement comes in the context of escalating trade tensions between India and the U.S., particularly under President Donald Trump's administration, which has been known for its aggressive tariff policies, as evidenced by the U.S. imposing additional tariffs on Indian imports in response to India's purchase of Russian oil, aiming to push India into an unfair trade deal.The backdrop includes significant trade figures from 2024, where U.S. goods trade with India reached an estimated $128.9 billion, with a U.S. goods trade deficit of $45.8 billion, indicating the scale of economic stakes involved in these tariff disputes, and the strategic importance of maintaining agricultural sectors amidst global trade pressures.


# Trump Tariff War: What's The Solution Now?

The President of United States, Donald Trump has taken a British strong stand against India and has started to impose tariffs as well due to the prevailing trading situation between India and Russia. However, global experts are pointing out that India must learn a lesson from this and instead look to find other avenues for revenue generation. The same can be understood from the latest statement from global entrepreneur, Anand Mahindra.Business leader Anand Mahindra has urged India to treat the U.S. tariffs as a chance for big reforms. Recently, the U.S. government announced a 50% tariff on some Indian goods, which could affect exports. But instead of seeing it as a problem, Mahindra wants India to see it as



an opportunity just like how the 1991 financial crisis led to major economic changes in the country.He called this situation a modern Manthan and asked if India can find Amrit from it. Mahindra suggested two important steps: First, improve ease of doing business by creating a fast, simple, and clear single-window clearance system across all states. Second, boost tourism to bring in foreign exchange by making travel easier, faster, and safer for international tourists.He also said India should support small businesses, invest more in infrastructure, give more help to manufacturing industries, and reduce import duties on raw materials to help local companies compete globally. Mahindra beli eves that every crisis brings unexpected chances. He mentioned how countries like the EU and Canada are also using challenges to make bold reforms. India, he said, should do the same and turn this global crisis into a new growth story.Tags: Anand Mahi ndra IndiaUSRelations Econo micReforms USInd iaTradeWar







# కోహ్లీ అదొక్కటి చేయకపోతే చాలు: ధోనీ!



టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని , విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి ఇటీవల చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్ల మధ్య మైదానం బయట కూడా మంచి స్నేహబంధం ఉందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.మహేంద్ర సింగ్ ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్నారు. విరాట్ కోహ్లీ కూడా టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. దీంతో ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కలిసి కనిపిస్తుంటారు. తరచుగా విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనితో సరదాగా గడపడం, ఆయన వెంట పడటం వంటివి అభిమానులను ఆకట్టుకుంటాయి.చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఒక అభిమాని విరాట్ కోహ్లీతో తన అనుబంధం గురించి ధోనిని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా ఎంఎస్ ధోని నవ్వుతూ..”విరాట్ కోహ్లీ ఒక మంచి గాయకుడు, డ్యాన్సర్, మిమిక్రీలో నిష్ణాతుడు, మూడ్ ఉంటే చాలా వినోదాత్మకంగా ఉంటాడు!” అని సరదాగా బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇద్దరి మధ్య ఉన్న స్నేహాన్ని, సాన్నిహిత్యాన్ని చాటిచెప్పాయి. ఎంఎస్ ధోని ఈ వ్యాఖ్యలు చేసిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది.ఎంఎస్ ధోని వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. వారి కామెంట్లు ఈ ఇద్దరు ఆటగాళ్ల పట్ల ఉన్న గౌరవాన్ని, ప్రేమను తెలియజేస్తున్నాయి. ధోని వ్యాఖ్యలపై అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. “వారిద్దరూ ఒకరినొకరు ఎంతగానో ప్రశంసించుకుంటారు” అని నెటిజన్ పేర్కొన్నారు. మరో యూజర్, “ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న విడదీయరాని బంధం ఇది. ధోని, కోహ్లీల మధ్య ఉన్న పరస్పర గౌరవమే భారత క్రికెట్‌ను ఇంత ప్రత్యేకంగా మార్చింది” అని అభిప్రాయపడ్డారు.”ధోని, విరాట్‌ల మధ్య బంధం మొదటి నుంచీ కనిపిస్తోంది, కానీ ధోని, యువరాజ్‌ల విషయంలో అలా చెప్పలేం” అని మరో వినియోగదారుడు పోల్చారు. ఎంఎస్ ధోని చేసిన ఈ సరదా వ్యాఖ్యలు, వారి మధ్య కేవలం ఒక సహచరుడిగా కాకుండా ఒక మంచి స్నేహితుడిగా ఉన్న బంధాన్ని సూచిస్తున్నాయి.

# టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ జీతం ఎంతంటే..?

ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన కనబర్చడంతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ మరోసారి వార్తల్లో నిలిచాడు.ఈ సిరీస్ సందర్భంగా గంభీర్ నిర్ణయాలను తప్పుబట్టిన నెటిజన్లే తాజా విజయంతో ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఒక దశలో టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి గంభీర్‌ను తప్పించాలనే డిమాండ్ కూడా వ్యక్తమైంది. కానీ రోహిత్, కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు లేకున్నా జట్టును గంభీర్ నడిపించిన తీరు.. సాధించిన విజయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంత జీతం తీసుకుంటాడనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.అత్యంత ధనిక క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ హెడ్ కోచ్ గంభీర్‌కు భారీ మొత్తంలోనే జీతాలు చెల్లిస్తుంది. అంతేకాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాలు, పెట్టుబడుల ద్వారా గంభీర్ బాగానే సంపాదిస్తున్నాడు.పలు బిజినెస్ సైట్స్ రిపోర్ట్స్ ప్రకారం టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ ఏడాదికి సుమారు రూ. 14 కోట్లు జీతంగా తీసుకుంటున్నాడు. అలవెన్సులు అదనం. విదేశీ పర్యటనల్లో డైలీ అలవెన్సుల కింద రూ. 21 000 లభిస్తుంది. ఐపీఎల్‌లో కేకేఆర్ మెంటార్‌గా గంభీర్ రూ. 25 కోట్లు తీసుకున్నాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా జీతం తక్కువ ఉన్నా.. దేశంపై ప్రేమతో గంభీర్ ఈ బాధ్యతలు చేపట్టాడు.ఓ జాతీయ చానెల్ వివరాల ప్రకారం గంభీర్ నెట్‌వర్త్ సుమారు రూ. 265 కోట్లుగా తెలుస్తోంది. బీసీసీఐ ద్వారా ఏడాదికి రూ. 14 కోట్లు అందుకుంటున్న గంభీర్.. బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ద్వారా కోట్లలో ఆర్జిస్తున్నాడు. రెడ్‌క్లిఫ్ ల్యాబ్స్, క్రిక్‌ప్లే, ఎమ్ఆర్ఎఫ్, రీబాక్ వంటి పాపులర్ బ్రాండ్స్‌కు ఆయన ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు. అంతేకాకుండా వివిధ వ్యాపారాల్లో గంభీర్ పెట్టుబడులు పెట్టాడు. కొన్ని రెస్టారెంట్లలో భాగస్వామిగా ఉన్నాడు. 2019-2024 వరకు లోక్‌సభ ఎంపీగా ఉన్నప్పుడు కూడా ఆయనకు జీతం లభించేది. ప్రస్తుతం ఆయనకు మాజీ ఎంపీగా పెన్షన్ వస్తుంది. అయితే ఇది అతను తీసుకుంటున్నారా? వద్దని చెప్పారా? అనే విషయం తెలియదు. తన నియోజకవర్గంలో గంభీర్ కొన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాడు.రియల్ ఎస్టేట్‌లో కూడా గంభీర్‌కు భారీగా పెట్టుబడులు పెట్టాడు. ఢిల్లీలోని రాజేంద్ర నగర్‌లో రూ. 20 కోట్లు విలువ చేసే ఒక లగ్జరీ బంగ్లా ఉంది. మల్కపూర్ గ్రామంలో రూ.కోటి విలువైన ప్లాట్, నోయిడాలోని జేపీ విష్ టౌన్‌లో రూ.4 కోట్లు విలువ చేసే మరొక ప్లాట్ కూడా గంభీర్‌కు ఉంది. గంభీర్‌కు పలు లగ్జరీ కార్లు కూడా ఉన్నాయి. బీఎమ్‌డబ్ల్యూ 530డీ, ఆడీ క్యూ5, మహీంద్రా బొలేరో స్టింగర్, మారుతి సుజుకి, టయోటా కరోలా వంటి కార్లు కూడా ఉన్నాయి.

# లెజెండరీ డైరెక్టర్ మళ్లీ అలాంటి సినిమాలు తీయగలరా?



మణిరత్నం. ఈయన గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. దేశంలోని గొప్ప డైరెక్టర్లలో మణిరత్నం కూడా ఒకరని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తన ప్రత్యేక శైలితో ఇండియన్ సినీ ఇండస్ట్రీని గొప్పగా మలిచిన లెజండరీ డైరెక్టర్ ఆయన. దేశ సమస్యలను ప్రేమ కథలతో ముడిపెట్టి ఎంతో డెప్త్ ఉన్న కథనాలను అందించడంలో ఆయన దిట్ట.కేవలం ఓ తరం మాత్రమే కాకుండా అన్ని తరాల ఆడియన్స్ ను ఆకట్టుకునేలా సినిమాలు చేయడం ఆయన స్పెషాలిటీ. ఆయన్నుంచి వచ్చిన గీతాంజలి, రోజా, బొంబాయి, దిల్ సే లాంటి సినిమాలు ఎంత పెద్ద విజయాలుగా నిలిచాయో కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇంకా చెప్పాలంటే ప్రేమ కథలను తెరకెక్కించడంలో మణిరత్నం పీహెచ్‌డీ చేశారని చెప్పొచ్చు.అలాంటి మణిరత్నం గత కొంత కాలంగా సరైన ఫామ్ లో లేరు. ఆయన్నుంచి వచ్చిన సినిమాలు ఆడియన్స్ ను పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాయి. మధ్యలో పొన్నియన్ సెల్వన్ ఫ్రాంచైజ్ లో రెండు సినిమాలు తీసి ఆ సినిమాతో ఆడియన్స్ ను ఇంప్రెస్ చేశారు కానీ ఆ ముందు వచ్చిన కొన్ని సినిమాలు, రీసెంట్ గా కమల్ తో చేసిన థగ్ లైఫ్ చూసిన ఆడియన్స్ మణిరత్నం అవుట్‌డేటెడ్ అయిపోయారని కామెంట్స్ చేశారు.అయితే థగ్ లైఫ్ తర్వాత ఇప్పుడు మణిరత్నం కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ కొడుకు ధృవ్ విక్రమ్ హీరోగా, రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఓ లవ్ స్టోరీని చేయనున్నారని తెలుస్తోంది. ధృవ్, రుక్మిణితో ఓ అద్భుతమైన ప్రేమ కథను రూపొందించాలని మణిరత్నం ప్లాన్ చేస్తున్నారట. అసలే మణిరత్నం తన ఫామ్ ను కోల్పోయారని కామెంట్స్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన్నుంచి మరో రోజా, బొంబాయి, దిల్ సే లాంటి సినిమా వస్తుందని ఆశించొచ్చా అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కానీ మణిరత్నం మాత్రం ఈ సినిమా విషయంలో చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న ఈ లవ్ స్టోరీ నవంబర్ నుంచి మొదలవనుందని, ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారని తెలుస్తోంది.


# 75 ఏళ్ల రజినీ.. అలాంటి రిస్క్ ఎందుకు..?



రిస్క్ ని రస్క్ లో టీలో నంజుకుని మరీ తినేయడం మన సూపర్ స్టార్ రజినీకి అలవాటే. తన సంకల్పం ఎంత గొప్పదో అందరికీ తెలిసిందే. అందుకే సాధారణ బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ గా ఆయన సినీ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుంది. 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ ఇయర్ లో కూడా సినిమా కోసం కష్టపడుతున్నాడు రజినీకాంత్. 74 ఏళ్ల వయసులో రజినీ తన ఫ్యాన్స్ ని.. ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలని చూస్తున్నారు. అందుకు ఈజీ మెథడ్ ని కాదు కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటున్నారు.ఈమధ్య స్టార్ సినిమాల్లో ఎక్కువ కష్టం లేకుండా సీజీలు వాడేస్తున్నారు. రియల్ లొకేషన్ పర్మిషన్స్ ఇంకా అక్కడికి వెళ్లి షూట్ చేయడం లాంటివి కాస్త ఎక్కువ ఖర్చు అవుతుందని దానిలో సగానికే సీజీ తో చేసేస్తున్నారు. ఐతే ఆడియన్స్ ఏవి రియల్ లొకేషన్స్, ఏది గ్రాఫిక్స్ అన్నది ఇట్టే కనిపెడుతున్నారు. ఈమధ్య కొన్ని సినిమాలు అలానే సీజీ వర్క్ బాగాలేక బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి.అందుకే వాళ్లకి అలాంటి ఛాన్స్ ఇవ్వకూడదు అనుకుని రజినీకాంత్, లోకేష్ కూలీ సినిమాకు మాక్సిమం రియల్ లొకేషన్స్ లోనే రియల్ ఎన్విరాన్మెంట్ తోనే చేశారట. సీజీ వర్క్ సినిమాలో చాలా తక్కువ ఉంటుందని లోకేష్ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. భారీ బడ్జెట్ సినిమా.. పాన్ ఇండియా రిలీజ్.. స్టార్ హీరోలతో పని అంటే.. వాళ్లని రిస్క్ లో పెట్టడం ఎందుకని సీజీలతో లాగిస్తున్నారు డైరెక్టర్స్.కానీ లోకేష్ మాత్రం ఆ విషయంలో నో కాంప్రమైజ్ అనేస్తున్నాడు. రజినీ కూడా దానికి సపోర్ట్ చేయడంతో కూలీ సినిమా అంతా కూడా రియల్ లొకేషన్స్ తోనే చేశారట. సినిమా అంటే అంత డెడికేటెడ్ గా ఉంటారు కాబట్టే 50 ఏళ్లుగా భాషతో సంబంధం లేకుండా రజినీకాంత్ ని ఆడియన్స్ తమ హృదయాల్లో ఉంచుకున్నారు.రజినీకాంత్ కూలీ సినిమా ఈ నెల 14న వస్తుంది. ఈ సినిమాలో మన కింగ్ నాగార్జున విలన్ గా చేశారు. సినిమాలో కన్నడ ఉపేంద్ర, బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ లు కూడా ఉన్నారు. శృతి హాసన్ సత్యరాజ్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుద్ ఇచ్చిన మ్యూజిక్ సూపర్ హైప్ తెచ్చింది.ఐతే ఆగష్టు 14న కూలీ సినిమాకు పోటీగా వార్ 2 వస్తుంది. హృతిక్ రోషన్, ఎన్ టీ ఆర్ కలిసి నటించిన ఈ సినిమాలో కియరా అద్వాని హీరోయిన్ గా నటించింది. అయాన్ ముఖర్జీ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ ను యష్ రాజ్ ఫిలింస్ భారీ బడ్జెట్ తో నిర్మించారు.

# ట్రెడిషనల్ లుక్స్ లో కృతి అందాల మాయ

లేటెస్ట్ గా కృతిశెట్టి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఫ్రెష్ బ్రీజ్‌లా కనిపిస్తున్నాయి. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన మార్క్ వేసుకుంటున్న కృతి, లైట్ బ్లూ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో సింప్లిసిటీకి సెన్సిబిలిటీని జోడించి, స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె వేసుకున్న బ్యూటిఫుల్ జ్యువెలరీ, క్లోజ్ అప్ కెప్చర్స్ లో ఎక్స్‌ప్రెషన్స్‌ను ఎలివేట్ చేస్తూ, ఆమె నేచురల్ గ్లో, క్యూట్ స్మైల్ కి మిలియన్ డాలర్ అటిట్యూడ్ జతయ్యింది.ఫోటోలలో కృతి ఒకసారి మాయాజాలంలా చూస్తే, ఇంకోసారి మనసుకు హత్తుకునేలా స్మైలిస్తూ చూపించింది. ట్రెడిషనల్ దుస్తుల్లోనూ ఎంతగా స్టైలిష్ గా కనిపించొచ్చో, ప్రూవ్ చేసింది. కళ్లలో ఉన్న ఎమోషన్, ముఖంలో కనిపించే ఫ్రెష్‌నెస్ ఆమె ఫోటోలకు స్పెషల్ ఫీల్ తీసుకొచ్చింది. జువెలరీ, మేకప్, హెయిర్ స్టైల్ అన్నింటిలోనూ ఒక సాఫ్ట్ టచ్ కనిపిస్తోంది.



ఫోటోగ్రఫీ, స్టైలింగ్ పరంగా కూడా ఆమె టీమ్ హైలెట్ అయింది.కృతిశెట్టి కెరీర్ విషయానికి వస్తే, ఆమె ‘ఉప్పెన’ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ‘శ్యామ్ సింగారాయ్’, ‘బంగార్రాజు’, ‘ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి’ లాంటి సినిమాల్లో నటించి, యూత్ ఆడియన్స్‌కు చేరువ అయింది. హిట్ ఆఫర్లతో పాటు, వరుసగా స్టార్ హీరోలతో కూడా అవకాశం అందుకుంటోంది. కానీ ఇటీవల వచ్చిన కొన్ని చిత్రాలు మిక్స్‌డ్ టాక్ రావడంతో, ఆమెకు హిట్ సినిమా అవసరం అయిన పరిస్థితి కనిపిస్తోంది.ఇటీవలే మోడ్రన్ గ్లామర్ ఫోటోషూట్‌లు షేర్ చేస్తూ, యువతను, ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది కృతి. రొటీన్ స్టైలింగ్‌కు భిన్నంగా, ట్రెడిషనల్ వేర్‌లో కూడా తనదైన మార్క్ చూపిస్తోంది. ఫ్యాన్స్ కామెంట్స్‌లో ఆమె న్యాచురల్ బ్యూటీని, నవ్వును ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు. ఇక అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో పాటు ఇలాంటి యునిక్ ఫోటోషూట్లతో కృతిశెట్టి తన మార్క్‌ను మరింత బలపర్చేందుకు ప్రయత్నిస్తోంది.

# విలన్ అవుతానని అమ్మ ముందే చెప్పింది



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్‌డమ్ సినిమాలో విలన్ గా నటించిన మలయాళ నటుడు వెంకిటేష్ మంచి మార్కులు వేసుకున్నారు. వెంకిటేష్ మలయాళంలో పెద్ద పాపులర్ నటుడేమీ కాదు. ఇప్పటివరకు నాలుగైదు సినిమాలే చేశారంతే. నటుడిగా చిన్న చిన్న పాత్రలు చేస్తున్న వెంకిటేష్ కు తెలుగులో కింగ్‌డమ్ లాంటి ప్రాజెక్టులో మెయిన్ విలన్ గా చేసే ఛాన్స్ రావడం చాలా పెద్ద విషయం.అయితే వచ్చిన అవకాశాన్నివెంకిటేష్ కూడా చాలా తెలివిగా వాడుకున్నారు. తెలుగులో చేసిన మొదటి సినిమానే అయినప్పటికీ అందరినీ ఇంప్రెస్ చేశాడతడు. మరీ ముఖ్యంగా కొన్ని సీన్స్ లో అయితే అతని నటనకు అందరూ ఫిదా అయిపోయారు. కళ్లతోనే హావభావాలు పలికించిన వెంకిటేష్ తీరుకి ఆడియన్స్ ఫ్యాన్స్ అయ్యారు. దాంతోనే వెంకిటేష్ మామూలు నటుడు కాదనే ఫీలింగ్ అందరికీ వచ్చేసింది.కింగ్‌డమ్ సినిమాతో మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న వెంకిటేష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. తన ఫ్యామిలీ మొత్తం తలైవార్ కు పెద్ద ఫ్యాన్స్ అని, ఆయన సినిమాలు చూస్తూనే పెరిగానని చెప్పారు. ఆయన యాక్టింగ్ చూస్తూ ఓ రోజు తాను తన తల్లితో హీరోని అవుతానని చెప్తే, తన తల్లి మాత్రం కాదు కాదు నువ్వు విలన్ అవ్వాలనుకుంటున్నావని చెప్పారని వెంకిటేష్ చెప్పారు.కేరళలోని సెకండ్ లార్జెస్ట్ థియేటర్లో సినిమా చూడ్డానికి వెళ్లినప్పుడు అక్కడ తన ఎంట్రీకి క్లాప్స్ కొట్టడం చూసి తన తల్లి ఎంతగానో సంతోషించారని, తన తల్లికి తన యాక్టింగ్ తో పాటూ సినిమా కూడా చాలా బాగా నచ్చిందని చెప్పారు వెంకిటేష్.బ్యాక్ గ్రౌండ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి వచ్చిన వెంకిటేష్ కెరీర్ స్టార్టింగ్ లో ఫేస్ బుక్ ద్వారా సినిమా ఛాన్సుల కోసం ట్రై చేసేవాడినని, జూనియర్ ఆర్టిస్టుగా చేసేటప్పుడు తనకు 500 ఇచ్చేవారని, ఆ టైమ్ లో ఆ డబ్బే తనకు చాలా ఎక్కువని చెప్పారు. ఓ సినిమాలో తనను హీరోగా అనౌన్స్ చేసి తర్వాత వేరే వాళ్లతో తీశారని, అయినా కూడా ఆ రోజు తనను హీరోగా గుర్తించడమే తనకు గొప్ప విషయమని ఎంతో పాజిటివ్ గా మాట్లాడారు వెంకిటేష్. ఎప్పటికైనా హీరోగా సినిమా చేసి స్టార్ అవ్వాలనేది తన కోరికగా వెంకిటేష్ తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM